పుట్టిన బిడ్డకు బంగారు ఉంగరం..
**28న ప్రారంభం**




www.trinetnews.com

# త్రినేత్ర తెలంగాణ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి 01 | సంచిక 43 | ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు | ఆదివారం సెప్టెంబర్ 20,2026 | పేజీలు:12 | వెల.10/-

## వరంగల్ ఎయిర్‌పోర్టుకు
# మంచి పేరు సూచించండి

- మామునూరు విమానాశ్రయం పనులు కీలక దశకు
- భూసేకరణకు రూ.295 కోట్లు కేటాయింపు
- 953 ఎకరాల పరిధిలో ఎయిర్‌పోర్టు అభివృద్ధి
- రన్‌వే, పార్కింగ్, సీవరేజ్ పనులకు ప్రణాళిక
- టెర్మినల్, ఏటీసీ టవర్, ఫైర్ స్టేషన్ నిర్మాణం
- చివరి ప్యాకేజీకి రూ.213.59 కోట్లు
- నవంబర్ నాటికి టెండర్ల ప్రక్రియ పూర్తి లక్ష్యం
- డిసెంబరులో శంకుస్థాపనకు ఏర్పాట్లు



**హైదరాబాద్:**
వరంగల్ ఎయిర్ పోర్టు కు పేరు సూచించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 'ఎక్స్' వేదికగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రభుత్వం కృషితో వరంగల్ విమానాశ్రయం కల సాకారం కాబోతోందన్నారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్లపాటు కుటుంబ ప్రయోజనాలు, విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లపైనే దృష్టి పెట్టారు తప్ప.. వరంగల్ విమానాశ్రయం సాధించటంపై దృష్టి సారించలేదని విమర్శించారు. విమానాశ్రయం భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.295 కోట్లు కేటాయించడంతో పాటు.. అవసరమైన భూమిని సేకరించి ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు అప్పగించడంతో క్షేత్రస్థాయిలో కల రూపుదిద్దుకుంటోందన్నారు. ఇది కేవలం విమానాశ్రయం మాత్రమే కాదని.. పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉద్యోగాలు, పెట్టుబడులకు కొత్త గేట్‌వే అని సీఎం అభివర్ణించారు. అభివృద్ధి చెందుతున్న, అనుసంధానించబడిన తెలంగాణకు కొత్త చిహ్నంగా నిలవనున్న వరంగల్ మామునూరు విమానాశ్రయం నుంచి ప్రయాణించేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు చేపడుతున్న చర్యలు కీలక దశకు చేరుకున్నాయి. అనుమతుల దగ్గర నుంచి భూసేకరణ, సాంకేతిక పరమైన పరిశీలన దశలను దాటుకొని నిర్మాణ పనులను మూడు ప్యాకేజీలుగా చేపట్టేందుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్ణయించింది. ఇప్పటికే రెండు ప్యాకేజీల పనులకు వేర్వేరుగా టెండర్లు పిలిచి ప్రక్రియను పూర్తి చేసిన విషయం తెలిసిందే. విమానాశ్రయం నిర్మాణాలు జరిగే ప్రాంగణం 953 ఎకరాల చుట్టూ ప్రహరీ నిర్మాణం తొలి ప్యాకేజీలో చేపట్టనున్నారు. రన్‌వే, ఆవరణలో పార్కింగ్, సీవరేజ్ వ్యవస్థ నిర్మాణ పనులను రెండో ప్యాకేజీలో ప్రతిపాదించారు. ఇక ఆఖరు ప్యాకేజీ పనులైన టెర్మినల్ భవనం, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్, ఫైర్ స్టేషన్, విద్యుత్తు సబ్‌స్టేషన్ నిర్మాణాలను రూ.213.59 కోట్లతో చేపట్టనున్నారు. ఈ పనులకు సంబంధించి తాజాగా టెండర్లు పిలిచి నవంబరు నాటికి పూర్తయ్యేలా కార్యాచరణను సిద్ధం చేశారు. డిసెంబరులో శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయనున్నట్లు ఏఏఐ వర్గాల

## స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో
# కొత్త అవకాశాలు

- భారత్ ఇప్పటివరకు 40 ఎఫ్‌టీఏలపై సంతకాలు
- ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న భారత నైపుణ్యాలపై విశ్వాసం
- వ్యాపారులు, రైతులు, మహిళలకు కొత్త అవకాశాలు
- ప్రపంచంలో మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్
- టైర్-2, టైర్-3 నగరాల నుంచే సగం స్టార్టప్‌లు
- దేశ అభివృద్ధిలో యువతే కీలకం
- యువతకు సమగ్ర అవకాశాలే ప్రభుత్వ లక్ష్యం


2లో..

## ఇది ప్రకృతి కరువు కాదు..
# కాంగ్రెస్ తెచ్చిన కరువు

- సాగునీరు, కరెంట్ కష్టాలకు ప్రభుత్వం బాధ్యత వహించాలి
- కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా వినియోగం తక్కువ
- ఏపీ 71.5%.. తెలంగాణ 28% నీటినే వాడుకుంది
- కల్వకుర్తిలో 5 మోటార్లు ఎందుకు నడపడం లేదు?
- కాంగ్రెస్ వైఫల్యంతోనే పంటలు ఎండిపోయే పరిస్థితి
- సుందిళ్ల, అన్నారం బ్యారేజీలపై CPWRS 'వెరీ గుడ్' నివేదిక



2లో..

**హైదరాబాద్:**
సాగునీటి కష్టాలతో తమకు ఎలాంటి సంబంధం లేదని రేవంత్ సర్కార్ చెబుతోందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కరెంట్ కష్టాలతోనూ తమకెలాంటి సంబంధం లేదని ప్రభుత్వం అంటుంది. ఇవన్నీ ప్రకృతి తెచ్చిన కష్టాలుగా ప్రభుత్వం చెబుతూ ప్రభుత్వం చేతులెత్తేసిందన్నారు.



## లక్ష స్కూళ్లను మూసేశారు..: రాహుల్ గాంధీ

విద్యార్థులే దేశ భవిష్యత్తు అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అయితే.. విద్యార్థులు ప్రశ్నించవద్దని కోరుకునే ఒక 'వ్యవస్థ'.. దేశం మొత్తాన్ని తన గుప్పిట్లోకి తీసుకుందని ఆరోపించారు. ఆ వ్యవస్థను ప్రశ్నిస్తున్న వారిని కొంతమంది గుడ్డిగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు.

2లో..

## హైకోర్టు తీర్పుపై
# ఎస్ఎల్‌పీ దాఖలు

- మధ్యాహ్నం సుప్రీంకోర్టును ఆశ్రయించిన దానం
- ఎస్ఎల్‌పీపై విచారణకు అనుమతి వస్తుందా? ఉత్కంఠ
- విచారణ ఎప్పుడు చేపడతారనేది ఇంకా స్పష్టత లేదు
- ఇప్పటికే ఏలేటి, పాడి కౌశిక్‌రెడ్డి కేవియట్లు
- ఫిరాయింపు కేసులో హైకోర్టు అనర్హత వేటు
- 2024 ఏప్రిల్ 23 నుంచి అనర్హత అమల్లోకి
- ఖైరతాబాద్ స్థానం ఖాళీగా పరిగణించాలని ఆదేశం

**హైదరాబాద్:**
హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ దానం నాగేందర్ ఇవాళ మధ్యాహ్నం సుప్రీంకోర్టులో ఎస్ఎల్‌పీ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు అనుమతిస్తుందా? లేదా? అనేది వేచిచూడాల్సి ఉంది. సర్వోన్నత న్యాయస్థానం ఎప్పుడు విచారణకు స్వీకరిస్తుందనే విషయంపైనా స్పష్టత రావాల్సి ఉంది.


2లో

## ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించండి

- దమ్ముంటే రాజీనామా చేసి ఎన్నికలకు రండి
- రైతులకు అన్యాయం జరిగితే ఊరుకోం
- కరెంటు కోతలతో రైతులు అల్లాడుతున్నారు
- నీళ్లు ఇవ్వకపోతే గల్లా పట్టుకుని అడుగుతాం
- తప్పు చేశామని తేలితే చర్యలు తీసుకోండి
- లోవోల్టేజ్, కరెంట్ కోతలతో మోటార్లు కాలిపోతున్నాయంటున్న రైతులు
- నీళ్లు, కరెంట్ ఉన్నా అందించలేని స్థితిలో సర్కార్


2లో

**వనపర్తి జిల్లా:**
కాంగ్రెస్ నేతలకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలని.. దమ్ముంటే రాజీనామా చేసి ఎన్నికలకు రావాలన్నారు.



## పార్టీ ఫిరాయింపుల దుష్ట సంస్కృతిని తెచ్చిందే కేసీఆర్: టీపీసీసీ చీఫ్

దానం నాగేందర్ విషయంలో కోర్టు తీర్పు బీఆర్ఎస్, కేసీఆర్‌కి చెంపపెట్టు లాంటిదని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. కోర్టు తీర్పును తాము స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం కాంగ్రెస్‌దేనని ధీమా వ్యక్తం చేశారు. "పార్టీ ఫిరాయింపుల దుష్ట సంస్కృతిని తెచ్చిందే కేసీఆర్. తెదేపాలో గెలిచిన తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను, కాంగ్రెస్‌లో గెలిచిన సబితను బీఆర్ఎస్‌లో చేర్చుకుని మంత్రులను చేశారు. ప్రభుత్వాలను పడగొట్టి.. పార్టీలను చీల్చిన చరిత్ర భాజపాది. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను భాజపా నాశనం చేస్తోంది" అని టీపీసీసీ చీఫ్ వ్యాఖ్యానించారు.




## యూపీఐ పేమెంట్లు స్వీకరించబోం.. నగదు మాత్రమే!

**దిల్లీ:**
కేంద్రం తీసుకొచ్చిన మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధానంపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది.


2లో..

## ఎర్రవల్లి భూముల సర్వేలో మరో మలుపు

**ఎర్రవల్లి:**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం ఎర్రవల్లి లో భూముల సర్వే మరో మలుపు తిరిగింది. కేసీఆర్ ఫామ్‌హౌస్ సమీపంలోని 325 సర్వే నెంబరులో 388 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు సర్వే చేస్తున్నారు. అయితే, ఈ భూముల్లో తమకూ వాటా ఉందంటూ శివారు వెంకటాపూర్ గ్రామస్థులు ఆందోళనకు దిగారు.

## మధుయాస్కీ, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వర్గీయుల మధ్య తోపులాట

**హైదరాబాద్:**
సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన.. జీవో నం.118 ప్రకారం ఇళ్ల క్రమబద్ధీకరణ ధ్రువపత్రాల జారీ కార్యక్రమంలో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ నేత మధుయాస్కీ వర్గాల పరస్పర నినాదాలతో ఘర్షణ వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ , బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట జరగడంతో పోలీసులు రంగంలోకి దిగి ఇరు వర్గాలను చెదరగొట్టారు. ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, అజాహరుద్దీన్



## నైరుతి రుతుపవనాల ఉపసంహరణ ప్రక్రియ షురూ.. ఇకపై..

నైరుతి రుతుపవనాల ఉపసంహరణ ప్రక్రియ ప్రారంభమైంది. సెప్టెంబర్ 19న పశ్చిమ రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల నుంచి రుతుపవనాలు వెనక్కి వెళ్లడం ప్రారంభించినట్లు ఐఎండీ ధ్రువీకరించింది. సాధారణంగా సెప్టెంబర్ 17న ఉపసంహరణ ప్రారంభం కావాల్సి ఉండగా, ఈసారి రెండు రోజులు ఆలస్యమైంది.


మిగతాది 2లో

# స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో యువతకు కొత్త అవకాశాలు: మోదీ

మొదటిపేజీ తరువాయి
భారత్ పలు దేశాలతో కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు దేశీయ యువతకు కొత్త అవకాశాలను కల్పిస్తాయని ప్రధాని మోదీ తెలిపారు. దేశీయ నైపుణ్యాలపై ప్రపంచవ్యాప్తంగా విశ్వాసం పెరిగిందన్నారు. వర్చువల్‌గా నిర్వహించిన రోజ్‌గార్ మేళాలో ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు.'భారత్ ఇప్పటివరకూ 40 స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై సంతకాలు చేసింది. వ్యాపారులు, రైతులు, మహిళలు.. ఇలా ప్రతి ఒక్కరికీ కొత్త అవకాశాలు లభిస్తాయి. ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదిగింది. గుర్తింపు పొందిన స్టార్టప్‌లు దాదాపు సగం వరకు టైర్-2 టైర్-3 నగరాల నుంచే పుట్టుకొస్తున్నాయి. దేశీయ లక్ష్యాల సాధనకు యువతే కీలకం' అని మోదీ అన్నారు. యువతకు సమగ్ర అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు.

# లక్ష స్కూళ్లను మూసేశారు.. రాహుల్ గాంధీ

మొదటిపేజీ తరువాయి
మధ్యప్రదేశ్‌లోని ఇందౌర్‌లో నిర్వహించిన 'ఛాత్రోకీ గూంజ్' కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.

సోషల్ మీడియా సహా అన్నింటినీ జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ నియంత్రిస్తున్నారని, నిఘా కార్యకలాపాలకు పాల్పడుతున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ సందర్భంగా పలువురితో ఆయన మాట్లాడారు. ఎంపీపీఎస్సీలో అక్రమాలను ప్రశ్నిస్తే తమపై కేసు నమోదు చేసి జైలుకు పంపారని దేవాస్‌కు చెందిన ఓ విద్యార్థి పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లో నియామక పరీక్షలకు సంబంధించిన 13 శాతం కోటాను నిలిపివేసిన అంశాన్ని పలువురు లేవనెత్తారు.

# యూపీఐ పేమెంట్లు స్వీకరించబోం.. నగదు మాత్రమే!

మొదటిపేజీ తరువాయి
తాము యూపీఐ చెల్లింపులు స్వీకరించబోమని, నగదు మాత్రమే తీసుకుంటామని కొందరు వ్యాపారులు బోర్డులు పెడుతున్నారు. ఒకవేళ యూపీఐ పేమెంట్ చేస్తే అదనంగా చెల్లించాలంటున్నారు. దిల్లీ శివారులోని ఘజియాబాద్‌లో ఈ తరహా బోర్డులు ఎక్కువగా దర్శనమిస్తున్నాయి.

శ్రీరాముడిని ఆదర్శంగా తీసుకోండి.. విద్యార్థులకు అజిత్ డోభాల్ పిలుపు

పెద్ద వ్యాపార సంస్థలు, ఇ-కామర్స్ సంస్థలతో (పీ2ఎం) చేసే రూ.2000కు మించిన లావాదేవీలపై 0.4 శాతం ఎండీఆర్ విధిస్తున్నట్లు కేంద్రం ప్రకటించిన సంగతి తెలిసిందే. అక్టోబర్ 15 నుంచి దీనిని అమలు చేయనున్నారు. కాగా, దీనిపై వ్యాపారుల నుంచి నిరసనలు వ్యక్తమవుతున్నాయి. అదనపు ఖర్చును భరించేందుకు వారు ఇష్టపడటం లేదు. ఎండీఆర్ అమల్లోకి వచ్చిన తర్వాత వీలైనంత వరకు నగదునే చెల్లించాలని పెద్ద మొత్తంలో కొనుగోళ్లు చేసేవారిని ఇప్పటి నుంచే సిద్ధం చేస్తున్నారు.

# హైకోర్టు తీర్పుపై ఎస్‌ఎల్‌పీ దాఖలు

మొదటిపేజీ తరువాయి
ఒకవేళ దానం నాగేందర్ దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించి అప్పీలు దాఖలుకు అనుమతిస్తే.. హైకోర్టు తీర్పుపై దానం నాగేందర్ అప్పీలు చేసే అవకాశం ఉంటుంది. ఇదే కేసులో ఇప్పటికే భాజపా ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి కేవియట్ దాఖలు చేశారు.

భారాస తరఫున ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి ఎన్నికై కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన దానం నాగేందర్‌పై హైకోర్టు శుక్రవారం అనర్హత వేటు వేసింది. 2024 ఏప్రిల్ 23 నుంచి అనర్హత అమల్లోకి వచ్చినట్లు పేర్కొంది. ఆయనపై దాఖలైన అనర్హత పిటిషన్‌లను కొట్టివేస్తూ స్పీకర్ వెలువరించిన తీర్పులను రద్దు చేస్తూ హైకోర్టు 91 పేజీల తీర్పు వెలువరించింది. స్పీకర్ తీర్పును రద్దు చేయాలని కోరుతూ భారాస, భాజపాలు దాఖలు చేసిన పిటిషన్‌లను అనుమతించింది. భారాస సభ్యుడిగా ఉంటూ కాంగ్రెస్ అభ్యర్థిగా 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసినందున రాజ్యాంగంలోని పదో షెడ్యూలు పేరా 2(1)(ఎ) రెడ్‌విత్ 191(2) ప్రకారం దానం నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటిస్తున్నట్లు పేర్కొంది. అనర్హత నేపథ్యంలో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీగా ఉన్నట్లు పరిగణనలోకి తీసుకోవాలంది. ఈ ఉత్తర్వుల ప్రతిని స్పీకర్ కార్యదర్శికి, ఎన్నికల సంఘానికి పంపాలని రిజిస్ట్రీని ఆదేశించింది.

# ఎర్రవల్లి భూముల సర్వేలో మరో మలుపు

మొదటిపేజీ తరువాయి
388 ఎకరాల్లో ఎర్రవల్లి గ్రామస్థులకు 250 ఎకరాలు మాత్రమే ఉందని, మిగిలిన భూమిలో తమకూ హక్కులు ఉన్నాయని వెంకటాపూర్ వాసులు చెబుతున్నారు. కాస్రా, సిత్వార్ రికార్డుల ఆధారంగా సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. గతంలో అధికారులు, సిబ్బంది చేసిన తప్పిదాల కారణంగానే భూ రికార్డుల్లో మార్పులు చోటు చేసుకున్నాయని ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో తమకు అన్యాయం జరగకుండా చూడాలని అధికారులను కోరుతున్నారు.

**- రైతులకు నోటీసులు ఇస్తున్న అధికారులు**

ఎర్రవల్లిలోని సర్వే నెంబరు 325లో వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు అధికారులు నోటీసులు ఇచ్చారు. విడతల వారీగా నోటీసుల ప్రక్రియ కొనసాగుతోంది. మొత్తం 215 మందికి నోటీసులు ఇవ్వాలని అధికారులు నిర్ణయించగా.. ఇవాళ 50మంది రైతులకు జారీ చేశారు. సర్వే నెంబరు 325లో ఈనెల 21 నుంచి 4 విడతల్లో సర్వే కొనసాగనుంది. 21వ తేదీన రైతులు భూమి వద్దకు వచ్చి వివరాలు తెలియజేయాలని నోటీసులో పేర్కొన్నారు.

# ఇది ప్రకృతి కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు

మొదటిపేజీ తరువాయి
శనివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మట్లాడారు. శాసనసభలో ఎలినినో పై చర్చ సందర్భంగా ప్రకృతి తెచ్చిన కరువుగా ప్రభుత్వం చెప్పిందని ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్, రేవంత్ తెచ్చిన కరువని దుయ్యబట్టారు.

హరీష్ రావు మాట్లాడుతూ.. రాష్ట్ర భవిష్యత్ కోసం బాధ్యతగా మాట్లాడుతున్నా నీళ్లు, కరెంట్ ప్రకృతి తెచ్చిన కరువు కాదుకృష్ణా జలాల్లో శ్రీశైలం ప్రాజెక్టు లో 84 టీఎంసీ లు వాడుకుంటే ఆ నీళ్లు ఎక్కడ కల్వకుర్తి ద్వారా ఎత్తింది 8 టీఎంసీ లే మరి 84 టీఎంసీ లు ఎక్కడ ఎత్తారు. కల్వకుర్తి లో ఈ రోజు కూడా 5 మోటార్లలో అన్ని ఎందుకు నడపడం లేదు కాంగ్రెస్ వచ్చిన మూడేళ్లలో అతి తక్కువ నీటి వినియోగం కృష్ణా జలాల్లో ఏపీ 71.5 శాతం వాడితే... తెలంగాణ 28 శాతం మాత్రమే వాడింది అని అ?న్నారు.

కాంగ్రెస్ వైఫల్యం వల్లే రాష్ట్రంలో పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చింది. ప్రతిపక్షం పై దాడి చెయ్యడం తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవా సుందిల్ల, అన్నారం బ్యారేజీలపై వెరీ గుడ్ అని ఎజూఃషతీం నివేదిక ఇచ్చింది.మేడిగడ్డ వద్ద ఒక బ్లాక్ మాత్రమే సమస్య మేడిగడ్డ వద్ద 4 ౹వీజ లు నీటి ప్రవాహం ఉంది. కన్నేపల్లి పంప్ హౌస్ ఆన్ చేస్తే నీళ్ళు ఎత్తి పోసుకోవచ్చురిటైర్డ్ ఇంజనీర్లు కూడా నీళ్లు ఎత్తి పోసుకోవచ్చుని లేఖ రాశారని హరీష్ రావు రేవంత్ సర్కారుపై ధ్వజమెత్తారు.

# నైరుతి రుతుపవనాల ఉపసంహరణ ప్రక్రియ షురూ.. ఇకపై..

మొదటిపేజీ తరువాయి
వచ్చే 3-4 రోజుల్లో రాజస్థాన్, పంజాబ్, సౌరాష్ట్ర-కచ్‌లోని మరికొన్ని ప్రాంతాల నుంచి రుతుపవనాలు మరింతగా వెనక్కి వెళ్లేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ఐఎండీ తెలిపింది.

రుతుపవనాలు వాయవ్య భారతదేశం నుంచి నిష్క్రమిస్తున్నప్పటికీ, బంగాళాఖాతంలోని వాతావరణ వ్యవస్థ బలపడటంతో దక్షిణ, తూర్పు ప్రాంతాల్లో వర్షాలు కొనసాగనున్నాయి. దీంతో సెప్టెంబర్ 20న దక్షిణాది రాష్ట్రాల్లో వర్షాలు, ఉరుములు, బలమైన గాలుల పరిస్థితులను ప్రజలు గమనించాల్సి ఉంటుంది.

దక్షిణ భారతదేశంలోని పలు ప్రాంతాలతో పాటు అండమాన్-నికోబార్ దీవుల్లో సెప్టెంబర్ 20, ఆదివారం భారీ వర్షాలు, ఉరుములతో కూడిన వానలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. తీర ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, తెలంగాణతో పాటు అండమాన్-నికోబార్ దీవుల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అంచనా వేసింది.

ఈ ప్రాంతాల్లో పిడుగులు, ఉరుములతో కూడిన వర్షంతో పాటు గంటకు 40--50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో పగటిపూట బలమైన ఉపరితల గాలులు వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. తూర్పు రాజస్థాన్, గంగా పరివాహక పశ్చిమ బెంగాల్, ఝార్ఖండ్, కొంకణ్-గోవా, మధ్యప్రదేశ్, ఉత్తర కర్ణాటక, తెలంగాణ, విదర్భ ప్రాంతాల్లో గంటకు 30--40 కిలోమీటర్ల వేగంతో గాలులతో కూడిన ఉరుములు, పిడుగులు సంభవించే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాల్లోనూ ఉరుములు, పిడుగులు ఉంటాయని అంచనా.

ఇదిలా ఉండగా, ఉత్తర అండమాన్ సముద్రంలో ఏర్పడిన వాతావరణ వ్యవస్థ రానున్న రోజుల్లో మరింత బలపడనుంది. సెప్టెంబర్ 18న అల్పపీడనంగా మారిన ఈ వ్యవస్థ సెప్టెంబర్ 21 నాటికి వాయుగుండంగా, సెప్టెంబర్ 22 నాటికి తీవ్ర వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ఇది ఒడిశా-ఆంధ్రప్రదేశ్ తీరంవైపు కదులుతూ సెప్టెంబర్ 23 ప్రాంతంలో ఆ తీరాన్ని చేరే అవకాశం ఉంది. దీని ప్రభావంతో వచ్చే వారం తూర్పు భారతదేశంలోని వర్షపాతంపై ప్రభావం పడే అవకాశం

# రేవంత్ సర్కార్‌కు కేటీఆర్ సవాల్

మొదటిపేజీ తరువాయి
శనివారం ఆయన వనపర్తి నియోజకవర్గం పెబ్బేరులో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. కరెంటు కోతలతో రైతులు అల్లాడుతున్నారని.. రైతులకు అన్యాయం జరిగితే ఊరుకోమంటూ తేల్చి చెప్పారు.

"ప్రభుత్వాన్ని వదిలిపెట్టేది లేదన్న కేటీఆర్.. నీళ్లు ఇవ్వకపోతే గల్లా పట్టుకుని అడుగుతామన్నారు. తాము తప్పు చేశామని తేలితే చర్యలు తీసుకోండి.. అక్రమాలు జరిగితే ప్రజలకు చూపించి యాక్షన్ తీసుకోవాలన్నారు. రైతులు విద్యుత్, సాగునీటి కష్టాలు చెప్పుకున్నారు.. ప్రకృతి కావాల్సినన్ని నీళ్ళు ఇచ్చినా రైతులకు సాగునీరు లేదు" అని కేటీఆర్ పేర్కొన్నారు.

"ఉమ్మడి రాష్ట్రంలో ఏడు మెగా వాట్ల సామర్థ్యం ఉండేది. 24 వేల మెగా వాట్లకు విద్యుత్ సామర్థ్యం పెంచినం. అత్యల్పంగా కృష్ణా నీళ్లను తెలంగాణ వాడుకుంది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ముప్పై శాతం కంటే ఎక్కువ నీళ్లు వాడుకున్నాం. పాలమూరులో పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్ట్‌లుగా మార్చినం. ఏడు లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. వరద వస్తుందంటే వెంటనే నీళ్లు మళ్లించే వాళ్లం.

..చెక్ డ్యామ్‌లు, చెరువులు నింపి పాలమూరులో నీళ్లు ఇచ్చాం. రెండు సబ్ స్టేషన్‌లకు రైతులతో కలిసి వెళ్ళాం. అధికారులు సమాధానం చెప్పలేకపోతున్నారు. ఆరు గంటలకు మించి విద్యుత్ సరఫరా కావట్లేదని రైతులు చెప్తున్నారు. లో వోల్టేజ్, తరచూ కట్ చేయడంతో మోటార్లు కాలిపోతున్నాయని అంటున్నారు. నీళ్లు, కరెంట్ ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇవ్వలేకపోతుంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు విద్యుత్ కష్టాలు, తాగునీటి కష్టాలు ఉన్నాయని చెప్తున్నారు. అన్ని ఉన్నప్పటికీ ఇవ్వలేని స్థితిలో కాంగ్రెస్ సర్కార్ ఉంది" అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కేజ్రీవాల్, ఆయన ఫ్యామిలీకి ఎస్ఐఆర్ నోటీసులు.. ఇదెలా సాధ్యం?

ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు ఆయన కుటుంబంలోని నలుగురికి ఢిల్లీ ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నోటీసులు జారీ చేసింది. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ఈ నోటీసులు ఇచ్చారు. కేజ్రీవాల్, ఆయన భార్య సునీతా కేజ్రీవాల్, కుమారుడు పుల్కిత్ కేజ్రీవాల్, తల్లిదండ్రులు గోవింద్ రామ్ కేజ్రీవాల్, గీతా దేవి పేర్లు నోటీసుల్లో ఉన్నాయి. కేజ్రీవాల్ న్యూఢిల్లీ-40 అసెంబ్లీ నియోజకవర్గంలో నమోదైన ఓటరు. ఢిల్లీ ఎన్నికల సంఘం పత్రాల ప్రకారం, న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలోని 'పార్ట్-51, కేజీ మార్గ్' పరిధిలో మొత్తం 110 మంది ఓటర్లకు నోటీసులు జారీ అయ్యాయి. వీరిలో కేజ్రీవాల్, ఆయన కుటుంబంలోని మరో ఐదుగురు ఉన్నట్లు ఎన్నికల సంఘం వివరించింది.

ఈ పరిణామంపై ఆమ్ ఆద్మీ పార్టీ ప్రశ్నలు లేవనెత్తింది. "ఈ దేశంలో జరుగుతున్న ప్రతిదీ సుప్రీం లార్డ్‌ను సంతోషపెట్టేందుకేనా? మూడుసార్లు ఢిల్లీ ముఖ్యమంత్రిగా పనిచేసిన అరవింద్ కేజ్రీవాల్ జీ, ఆయన కుటుంబ సభ్యుల పేర్లు ఢిల్లీ ఓటరు జాబితాలో లేకపోవడం ఎలా సాధ్యం?" అని పార్టీ ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించింది.



ఇదే సమయంలో ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాకు కూడా ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నోటీసు జారీ అయింది. ఆమె వివరాలు, పత్రాలను పరిశీలించిన తర్వాత ఓటరు నమోదు చెల్లుబాటు అయ్యిందని ఎన్నికల సంఘం తెలిపింది. శాలిమార్ బాగ్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన తుది ఓటరు జాబితాలో ఆమె పేరు నవంబర్ 4న చేర్చనున్నారు.

ఆగస్టు 31న విడుదలైన ముసాయిదా ఓటరు జాబితా నుంచి ఢిల్లీలో దాదాపు 47.6 లక్షల పేర్లు తొలగించారు. గృహస్థాయి ధ్రువీకరణలో వీటిని గైర్హాజరు, వేరే ప్రాంతానికి మారినవారు, మరణించినవారు, నకిలీ నమోదులు, ఇతర కారణాలుగా వర్గీకరించారు. సెప్టెంబర్ 30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌లను దాఖలు చేయవచ్చు. సెప్టెంబర్ 16 నాటికి ఓటరు జాబితాలో పేర్ల చేర్పు కోసం 68,043 ఫారం-6 దరఖాస్తులు వచ్చాయి. ఎస్ఐఆర్ ప్రక్రియలో తుది ఓటరు జాబితాను నవంబర్ 4న విడుదల చేయనున్నారు. అంతకుముందు దరఖాస్తులు, అభ్యంతరాలను పరిశీలించి అక్టోబర్ 29 నాటికి పరిష్కరించనున్నారు.

# 180 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులకు నోటీసులు

కర్ణాటకలోని చిక్కబళ్లాపూర్ జిల్లాలో 7వ తరగతి విద్యార్థుల ప్రాథమిక అభ్యసన స్థాయిపై నిర్వహించిన పరీక్షల్లో ఆందోళనకర అంశాలు వెలుగుచూశాయి. కొంతమంది విద్యార్థులకు సాధారణ కన్నడ అక్షరాలు రాయడం, కూడికలు, తీసివేతలు చేయడం కూడా కష్టంగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో 180 మంది ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు వివరణ కోరుతూ నోటీసులు జారీ చేశారు.



చిక్కబళ్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను ఎమ్మెల్యే ప్రదీప్ ఈశ్వర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొంతమంది 7వ తరగతి విద్యార్థులు సాధారణ గణిత సమస్యలను పరిష్కరించలేకపోవడం, కన్నడ అక్షరాలను రాయలేకపోవడం ఆయన దృష్టికి వచ్చింది. దీనిపై సెప్టెంబర్ 4న విద్యాశాఖ అధికారులకు లేఖ రాసి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆ తర్వాత చిక్కబళ్లాపూర్ తాలూకాలోని ప్రభుత్వ, ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలల్లో 7వ తరగతి విద్యార్థుల సామర్థ్యాన్ని విద్యా సమన్వయకర్తలు, బ్లాక్ రిసోర్స్ పర్సన్స్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ పరీక్షించారు. ఆశించిన కనీస అభ్యసన స్థాయికి చాలా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారి పేర్లతో పాటు గత తరగతుల్లో వారికి బోధించిన ఉపాధ్యాయుల వివరాలను విద్యాశాఖకు అందించారు.

సెప్టెంబర్ 15న చిక్కబళ్లాపూర్ బ్లాక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కార్యాలయం నుంచి ఉపాధ్యాయులకు నోటీసులు జారీ అయ్యాయి. విద్యార్థులు ఆశించిన ప్రాథమిక అభ్యసన స్థాయిని ఎందుకు చేరుకోలేకపోయారో వివరణ ఇవ్వాలని అందులో కోరారు. నోటీసు అందుకున్న మూడు రోజుల్లో ఆధారాలతో కూడిన లిఖితపూర్వక సమాధానం ఇవ్వాలని ఆదేశించారు. సమాధానాలను పరిశీలించిన తర్వాత నిబంధనల ప్రకారం తదుపరి క్రమశిక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.


ప్రభుత్వం విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరిచేందుకు పలు పథకాలు అమలు చేస్తున్నప్పటికీ, నిర్ణీత సమయంలో అవసరమైన విద్యను అందించడంలో విఫలమైతే ఆ కార్యక్రమాల లక్ష్యాలు దెబ్బతింటాయని విద్యాశాఖ నోటీసులో పేర్కొంది. ఉపాధ్యాయుల వివరణల పరిశీలన అనంతరం తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకోనున్నారు.

# రూ.13 కోట్ల కారులో వచ్చిన 26 ఏళ్ల మహిళా ఎమ్మెల్యే

పట్నా: బిహార్ ఎమ్మెల్యే, ప్రముఖ గాయని మైథిలీ ఠాకూర్ (26) ముంబైలోని ప్రసిద్ధ లాల్‌బాగ్చా రాజా మండపాన్ని సందర్శించారు. గణేశుడిని దర్శించుకున్న ఆమె.. నీలిరంగు రోల్స్ రాయిస్ కలినన్‌లో మండపానికి రావడం ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆమె రాకకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

చౌఫర్ నడిపిస్తున్న ఈ విలాసవంతమైన కారులో వెనుక సీట్లో మైథిలీ ఠాకూర్ కూర్చున్నారు. లాల్‌బాగ్చా రాజా మండపం చుట్టూ భారీగా భక్తులు ఉండటంతో కారు నెమ్మదిగా ముందుకు కదిలింది. ఈ సమయంలో ఆమె అక్కడున్న వారితో మాట్లాడటం, ఫొటోలకు పోజులివ్వడం కనిపించింది. మండపం ప్రధాన ద్వారం వద్దకు చేరుకునే సమయంలో కూడా ఆమె ప్రజలకు చేతులు ఊపుతూ అభివాదం చేశారు.

ఈ రోల్స్ రాయిస్ కారు మైథిలీ ఠాకూర్‌దేనా అనే విషయం స్పష్టంగా తెలియలేదు. వాహన నంబర్ ప్లేట్ ప్రకారం అది ముంబై సమీపంలోని వాషి ఆర్టీఓలో నమోదైన వాహనంగా తెలుస్తోంది.



ఆమెకు సొంతంగా ఈ కారు ఉందా? అద్దెకు తీసుకున్నారా? లేదా ప్రత్యేక ఏర్పాటులో భాగంగా ఆమె కోసం వాహనాన్ని సమకూర్చారా? అనే దానిపై అధికారిక సమాచారం లేదు.

దర్శనం సందర్భంగా మైథిలీ ఠాకూర్ గణేశుడి విగ్రహం ముందు తల వంచి ప్రార్థనలు చేశారు. అనంతరం లాల్‌బాగ్చా రాజా సార్వజనిక గణేశోత్సవ మండల్ ప్రతినిధులు ఆమెను సత్కరించారు.

మండపానికి వచ్చిన సమయంలో అభిమానులు ఆమెతో ఫొటోలు దిగారు.

మైథిలీ ఠాకూర్ వచ్చిన రోల్స్ రాయిస్ కలినన్ ప్రపంచంలోని ఖరీదైన విలాసవంతమైన ఎస్‌యూవీల్లో ఒకటిగా పేరుంది. దీని ఎక్స్‌షోరూమ్ ధర సుమారు రూ.10.50 కోట్లుగా ఉంది. ముంబైలో పన్నులు, బీమా, ఇతర ఛార్జీలు, వేరియంట్‌ను బట్టి ఆన్‌రోడ్ ధర సుమారు రూ.13.11 కోట్ల నుంచి రూ.15.30 కోట్ల వరకు ఉండొచ్చు. ఇందులో కలినన్ సిరీస్ 2, బ్లాక్ బ్యాడ్జ్ సిరీస్ 2 వేరియంట్లు ఉన్నాయి.

లాల్‌బాగ్చా రాజా దర్శనానికి ఒక రోజు ముందు మైథిలీ ఠాకూర్ ముంబైలోని అంబానీ కుటుంబ నివాసం యాంటీలియాలో జరిగిన గణేశ్ చతుర్థి వేడుకలకు కూడా హాజరయ్యారు. అక్కడ ఈషా అంబానీ ఆమె గానాన్ని ప్రశంసిస్తూ, తమ పిల్లలు ఆమె పాటలను తరచూ వింటారని చెప్పినట్లు మైథిలీ షేర్ చేసిన వీడియోలో కనిపించింది. మైథిలీ ఠాకూర్ లాల్‌బాగ్చా రాజా దర్శనం, ఆమె విలాసవంతమైన కారులో వచ్చిన దృశ్యాలు ప్రస్తుతం సామాజిక

# బొప్పాయి సాగుపై అన్నదాత ఆసక్తి

**40 నుంచి 90 శాతం వరకు రాయితీలు**
**ఉద్యాన పంటలకు ప్రభుత్వం సహకారం**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19: రాష్ట్రంలో బొప్పాయి సాగు వైపు రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రాయితీలు, మార్కెటింగ్ సదుపాయాలు రైతులను ఆకర్షిస్తున్నాయి. తక్కువ కాలంలో దిగుబడి రావడం, మార్కెట్లో డిమాండ్ ఉండడం, ఉద్యానశాఖ ద్వారా వివిధ రకాల ప్రోత్సా హకాలు లభిస్తుండడంతో రైతులు ఈ పంట వైపు మొగ్గుచూపుతున్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 3,862 మంది రైతులు 7,609 ఎకరాల్లో బొప్పాయి సాగు చేస్తున్నట్లు ఉద్యానశాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జిల్లాల వారీగా చూస్తే సంగారెడ్డి మొదటి స్థానంలో, రంగారెడ్డి రెండో స్థానంలో ఉన్నాయి.

**తక్కువ కాలంలో అధిక దిగుబడి**

బొప్పాయి పంటకు మార్కెట్లో ఏడాది పొడవునా డిమాండ్ ఉండడం, తక్కువ వ్యవ ధిలో దిగుబడికి రావడం వంటి కారణాలతో

రైతులు ఈ పంటపై దృష్టి సారిస్తున్నారు. నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో శాస్త్రీయ పద్ధతుల్లోసా గుచేస్తే మంచి దిగుబడులు పొందే అవకాశం ఉండడంతో సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా కొందరు రైతులు బొప్పాయిని ఎంచుకుంటున్నారు. హైదరాబాద్ నగరానికి సమీపంలోని జిల్లాల్లో పండ్లకు భారీ వినియోగ మార్కెట్ ఉండడం కూడా బొప్పాయి సాగుకు కలిసి వస్తున్నది. సం గారెడ్డి, రంగారెడ్డి జిల్లాల్లో సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉండడానికి మార్కెట్ సమీపం, రవాణా సౌకర్యాలు కూడా ఒక కారణంగా చెబుతున్నారు.

**రాయితీలతో ప్రోత్సాహం**

ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించేందు కు ప్రభుత్వం వివిధ పథకాల కింద రైతులకు రాయితీలు అందిస్తున్నది. 40శాతం నుంచి గరిష్టంగా 90 శాతం వరకు రాయితీలు అం దుబాటులో ఉండడంతో రైతులపై ప్రారంభ పెట్టుబడి భారం



కొంత తగ్గే అవకాశం ఉన్నది. పంట సాగుకు అవసరమైన అంశాల్లో పథకాల నిబంధనలకు అనుగు ణంగా రైతులకు సహాయం అందుతున్నది. రాయితీలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు నాణ్యమైన మొక్కలు, శాస్త్రీయ సాగు పద్ధతులు పాటించాలని అధికారులు సూ చిస్తున్నారు. బొప్పాయి సాగులో నీటి యా జమాన్యం, ఎరువుల వినియోగం, తెగుళ్ల నియంత్రణ కీలకంగా ఉంటాయని చెబు తున్నారు. సాంప్రదాయ పంటలతో పోలిస్తే బొప్పాయిలో తక్కువ వ్యవధిలో దిగుబడులు పొందే అవకాశం ఉండడంతో రైతులు ఆసక్తి చూపుతున్నారు. అయితే నేల స్వభావం, నీటి లభ్యత, నాణ్యమైన నాట్ల సామగ్రి, తెగుళ్ల నియంత్రణ, మార్కెట్ ధరలు వంటి అంశాలపై ముందస్తు ప్రణాళికతో సాగు చేయాల్సి ఉంటుందని అధికారులు సూచిస్తున్నారు. అంతేకాదు బొప్పాయి మొక్కలు, ఎరువులు, మల్చింగ్, వ్యవసాయ బావులు, కుంటలు, బిందు సేద్యం, తుంపర సేద్యం మొదలైన వివిధ రకాల వనరులను అందజేస్తున్నారు. బ్యాంకులు నిర్ణీత యూనిట్ ధర ప్రకారం బొప్పాయి రైతులకు అందజేస్తున్నాయి.

**మార్కెట్ సదుపాయాలు**

బొప్పాయి, ఇతర పండ్లు, కూరగాయల మా ర్కెటింగ్కు వరంగల్, ఖమ్మం, గడ్డిఅన్నా రం ప్రాంతాల్లో మార్కెట్ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. పంటను కోత అనంతరం సమీప మార్కెట్లకు తరలించేం దుకు రవాణా, నిల్వ, విక్రయ వ్యవస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నది. మార్కెట్ సదుపాయాలు అందుబా టులో ఉండటం వల్ల రైతులు పంటను విక్రయించేందుకు ప్రత్యామ్నాయ కేంద్రాలను వినియోగించుకునే అవకాశం ఉంటుంది. ఉత్పత్తి పెరిగే కొద్దీ మార్కెటింగ్ వ్యవస్థ కూడా సమర్థంగా పనిచేసేలా చర్యలు తీ సుకోవాలని రైతులు కోరుతున్నారు. ఇదిలా ఉంటే బొప్పాయి దిగుబడి 202526లో 1,68,570 మెట్రిక్ టన్నులలో వస్తుందని అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని 32 జి ల్లాల్లోని 3,862 మంది రైతులు 7,609 ఎక రాల్లో బొప్పాయి సాగు చేస్తున్నారు. ఇందులో సంగారెడ్డి జిల్లాలో 870 మంది రైతులు 1,658 ఎకరాలు, రంగారెడ్డిలో 696 మంది

రైతులు 1,180 ఎకరాలు, ఖమ్మంలో 500 మంది రైతులు 1,124 ఎకరాలు, నాగర్ కర్నూల్లో 166 మంది రైతులు 387 ఎక రాల్లో సాగు చేస్తున్నారు..” అగ్రికల్చరల్ అండ్ ప్రాసెస్డ్ ప్రొడక్ట్ ఎక్స్పో ర్ట్ డెవలప్ మెంట్ అథారిటీ రాష్ట్రంలో తాజా పండ్లు, కూరగాయల సాగును ప్రోత్సహిం చేందుకు ఆర్థిక సహాయ (ఎఫ్ఎస్) పథకం అమలు చేస్తున్నది. ఉద్యాన పంటల విస్తీర్ణం పెంచడం, రైతులను అధిక విలువ కలిగిన పంటల వైపు ప్రోత్సహించడం ఈ కార్యక్ర మం లక్ష్యంగా ఉన్నది. బొప్పాయి వంటి పంటలకు అందుతున్న ప్రోత్సాహకాలతో సాగు విస్తీర్ణం మరింత పెరిగే అవకాశము న్నది. పంటల ఎంపిక నుంచి సాగు, కోత, మార్కెటింగ్ వరకు రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందిస్తే బొప్పాయి సాగు మరింత విస్తరించే అవకాశం ఉన్నద ని ఉద్యాన రంగ నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా మార్కెట్ ధరల్లో హెచ్చుతగ్గుల ను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందుగానే విక్రయ ప్రణాళిక రూపొందించుకోవాలని సూచిస్తున్నారు. బొప్పాయి సాగు విస్తీర్ణం పెరుగుతున్నప్పటికీ, రైతులకు స్థిరమైన ఆదాయం లభించాలంటే నాణ్యమైన మొక్కల సరఫరా, తెగుళ్ల నియంత్రణ, శా స్త్రీయ సాగు పద్ధతులు, పంట అనంతర నిర్వ హణ, మార్కెటింగ్ సదుపాయాలు కీలకంగా మారనున్నాయి.

# విద్యార్థులకు మరింత ఆకర్షనీయమైన రంగుల్లో యూనిఫాం

**వచ్చే ఏడాదికి ఇప్పటి నుంచే ప్రణాళిక**
**ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19: విద్యార్థులకు అందించే యూనిఫాం మరింత ఆకర్షనీయమైన రంగుల్లో ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. డిజైన్లలో వైవిధ్యానికి ప్రయత్నించాలని సీఎం అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అందించే యూనిఫాం, ఇతర సామగ్రి పంపిణీపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూల్స్ పిల్లలకు ఒక జత యూనిఫాం పంపిణీ పూర్తయిందని, రెండో జత యూనిఫాంను నెలాఖరులోగా అందజేస్తామని సీఎం రేవంత్ రెడ్డికి అధికారులు తెలియజేశారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులందరికీ నోటు పుస్తకాలు



పంపిణీ పూర్తయిందన్నారు. ప్రభుత్వ వసతిగృహాలు, రెసిడెన్షియల్స్ స్కూల్స్, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలోని విద్యార్థులందరికీ ప్లేట్లు, గ్లాసులు, కటోరాలు, స్పూన్లు, కప్పులు, కార్పెట్లు, బెడ్ షీట్లు, టవళ్లు పంపిణీ పూర్తయిందని సీఎంకు అధికారులు వివరించారు. వచ్చే ఏడాది పాఠశాలలు తెరిచిన రోజే యూనిఫాం, ఇతర సామగ్రి విద్యార్థులకు అందేలా ఇప్పటి నుంచే కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న విద్యార్థులకు అదనంగా 10 శాతం విద్యార్థులు పాఠశాలల్లో చేరే అవకాశం ఉన్నందున, అందుకు తగినట్లు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఈ ఏడాది అందించిన యూనిఫాం, ఇతర సామగ్రి నాణ్యతపై తల్లిదండ్రుల నుంచి సంతృప్తి వ్యక్తమైందని సీఎం అన్నారు. సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు సబ్యసాచి ఘోష్, బాల మాయాదేవి, అహ్మద్ నదీమ్, దివ్య దేవరాజన్, నవీన్ నికోలస్, శ్రుతి ఓజా, సైదులు, సంతోష్ ,సీతా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల ఇళ్ల స్థలాల సమస్యకు శాశ్వత పరిష్కారం:

**పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి 45 రోజుల గడువు**
**జిల్లా కలెక్టర్ల నేతృత్వంలో త్రిసభ్య కమిటీల ఏర్పాటు**
**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19: తెలంగాణ నేలకు వెలుగులు పంచేందుకు భూమి పొరల్లోకి దిగి, తమ చెమటను నల్ల బంగారంగా మారుస్తున్న సింగరేణి కార్మికుల సేవలు వెలకట్టలేనివని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సింగరేణి కుటుంబాలు దశాబ్దాలుగా నివసిస్తున్న తమ ఇళ్ల స్థలాలపై హక్కు పత్రాల కోసం నిరీక్షిస్తున్నాయని, వారి సుదీర్ఘ నిరీక్షణకు ముగింపు పలికేలా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సింగరేణి బొగ్గు బెల్ట్ ప్రాంతంలోని ఇళ్ల స్థలాల సమస్యకు చట్టబద్ధమైన పరిష్కారం చూపుతూ, అర్హులైన కుటుంబాలకు హక్కు కల్పించే ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. సింగరేణి కార్మికుల ఇండ్ల స్థలాల సమస్యపై శనివారం నాడు సచివాలయంలో



అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ,
దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సమయంలో జారీ చేసిన జి. ఓ. నె. 76, పరిగణనలోకి తీసుకొని, భూముల స్వభావం, ప్రభుత్వ/సింగరేణి హక్కులు, ప్రస్తుత నివాస పరిస్థితులు, చట్టపరమైన అంశాలను పరిశీలించి సమస్యను పరిష్కరిస్తున్నామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

45 రోజుల్లో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం

సింగరేణి బొగ్గు బెల్ట్ పరిధిలోని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, కొమురం భీమ్ ఆసిఫాబాద్, ఆదిలాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను గౌరవ హైకోర్టు ఆదేశాలకు లోబడి 45 రోజుల్లోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తుల పరిశీలన, పరిష్కారం కోసం ప్రతి జిల్లాలో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. జిల్లా కలెక్టర్ చైర్మన్గా, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రతినిధి, జిల్లా రిజిస్ట్రార్ సభ్యులుగా ఈ కమిటీలు పనిచేస్తాయని తెలిపారు.

దరఖాస్తుల పరిశీలనలో ఏవైనా అవకతవకలు లేదా నిబంధనలకు సంబంధించిన అంశాలు గుర్తిస్తే, అమలులో ఉన్న చట్టాలు, నిబంధనల ప్రకారం వాటిని సమీక్షించి తగిన నిర్ణయం తీసుకోవాలని అన్నారు. దశాబ్దాలుగా సింగరేణి ప్రాంతంలో ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న కుటుంబాలకు చట్టబద్ధమైన హక్కు కల్పించడం తమ ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని, అర్హులైన కుటుంబాలకు న్యాయం జరిగేలా నిబంధనల ప్రకారం ప్రక్రియను వేగంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

# కెంట్ యూనివర్సిటీతో ఓయూ విద్యా, పరిశోధన భాగస్వామ్యంపై చర్చలు..

**అంతర్జాతీయ భాగస్వామ్యాలను బలోపేతం చేయడమే లక్ష్యం: వీసీ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం..**

ఉస్మానియా యూనివర్సిటీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19: ఉస్మానియా యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ కెంట్ మధ్య విద్యా, పరిశోధన రంగాల్లో పరస్పర సహకారానికి అవకాశాలను అన్వేషిస్తూ శుక్రవారం సమావేశం జరిగింది. కెంట్ బిజినెస్ స్కూల్ (కేబిఎస్) డీన్ ప్రొఫెసర్ విక్కీ నైట్, ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం అధ్యాపకులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థుల మార్పిడి కార్యక్రమాలు, సంయుక్త పరిశోధన ప్రాజెక్టులు, ఇరు విశ్వవిద్యాలయాల స్థాయిలో విస్తృత సహకారానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ఇరు సంస్థల మధ్య అధ్యాపకుల పరస్పర అనుసంధానం (ఫ్యాకల్టీ మ్యాచింగ్) చేపట్టడం ద్వారా



అర్థవంతమైన విద్యా భాగస్వామ్యాలను అభివృద్ధి చేయాలని వీసీ ప్రొఫెసర్ కుమార్ ఆకాంక్షించారు. ప్రతిపాదిత సహకారాన్ని కార్యరూపంలోకి తీసుకెళ్లేందుకు తదుపరి చర్యలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. సమావేశంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ టు వీసీ ప్రొఫెసర్ ఎస్. జితేందర్ కుమార్ నాయక్, ఫ్యాకల్టీ ఆఫ్ మేనేజ్మెంట్ డీన్ ప్రొఫెసర్ వి. జహంగీర్, ఫ్యాకల్టీ ఆఫ్ కామర్స్ డీన్ ప్రొఫెసర్ ఇంద్రకంటి శేఖర్, రూసా నోడల్ ఆఫీసర్ ప్రొఫెసర్ శ్రీనివాసులు సి. తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్,19. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనంపై తిరుగుతూ పలు కాలనీలలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను దర్శించుకుని పూజలు నిర్వహించారు. ముందుగా గొల్ల కొమరయ్య కాలనీ కమిటీ హాల్ లో ఏర్పాటు చేసిన గణ నాథుడిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం జై నగర్, అణ౨ కాలనీ, జై ప్రకాష్ నగర్, పార్థి వాడ, అమ్ముగూడ, న్యూ బోయిగూడ, సున్నం బట్టి, బన్సీలాల్ పేట లోని దీజీ= నగర్, బండ మైసమ్మ నగర్, ఐ క్లాస్, వివేకానంద కమిటీ హాల్, మెట్ల బావి తదితర ప్రాంతాల్లోని పలు మండపాలలోని గణ నాథులకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఉత్సవాల నిర్వాహకులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను సన్మానించారు. ఎమ్మెల్యే వెంట బన్సీలాల్ పేట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, కొత్తూరు వెంకట్, వెంకటరమణ, అరుణ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, నెరేటి రవి, వినోద్, లక్ష్మీపతి, ప్రేమ్, శ్రీనివాస్, కుమార్ యాదవ్, అబ్బాస్, నాగభూషణం తదితరులు ఉన్నారు.

## గణపతి మండపాన్ని సందర్శించిన దిల్ రాజు





హైద్రాబాద్ , ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్, 19. సికింద్రాబాద్ మోండా మార్కెట్ లోని టకార బస్తీ లో సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ కుటుంబం ఏర్పాటు చేసిన ‘అశోక యువజన సంఘం’ మహా గణపతి విగ్రహాన్ని ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పద్మారావు గౌడ్ నిర్వహించే వినాయక ఉత్సవాలు విభిన్నంగా నిలిచి భక్తులను ఆకట్టుకుంటాయని దిల్ రాజు ఈ సందర్భంగా పేర్కొన్నారు. విభిన్న ఉత్సవాలు హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల సంస్కృతికి దర్పణంగా నిలుస్తాయని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. యువ నేత కిశోర్ కుమార్ తదితరులతో పాటు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
ఆదివారం సెప్టెంబర్ 20,2026
www.trinetnews.com

# వెల్దండలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం.

•గ్రామస్తుల హర్షం.

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19:
వెల్దండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ముందు ఏర్పాటు చేసిన నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. శ్రీరామ్ నగర్ కాలనీ పరిసర ప్రాంతాల్లో గత కొంతకాలంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుండటంతో, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకుని నూతన



ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరు చేయించచమని తెలిపారు. ఈ నూతన ట్రాన్స్‌ఫార్మర్ వల్ల విద్యుత్ సమస్యలు పూర్తిగా తొలగిపోయి, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందుతుందని ఆయన అన్నారు. ప్రజల అవసరాల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బస్నమోని శ్రీనివాస్, నాయకులు క్యాసరావు వెంకటయ్య, బయ్య మల్లయ్య, బాలరాజ్, ఎస్, శేఖర్ , ముదిగొండ రమేష్,పి దేవేందర్, యాదయ్య, సంతోష్ కుమార్, లేన్మన్ లక్ష్మణ్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్పీ చేతుల మీదుగా ప్లంబర్ డ్రెస్ కోడ్ మరియు ఐడి కార్డ్ ఓపెనింగ్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19:
వెంకంపేటలో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్లంబర్ శానిటరీ ట్రేడ్ టెక్నీషియన్ లో మీటింగ్ సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ లో మూడో తారీఖు నాడు దీక్ష ఏడో తారీఖు ముగించిన సందర్భంగా దీక్షకు మద్దతు ఇచ్చిన కల్లూరి రాజుగారికి ధన్యవాదాలు తెలుపుతూ ఈరోజు మీటింగ్ కు ఇద్దరిని ఆహ్వానించడం జరిగింది. మేము పిలవగానే మాకు సహకరించిన డిఎస్పి నాగేంద్ర చారి గారికి మరియు కల్లూరి రాజు గారికి ధన్యవాదాలు తో పాటు మా యొక్క ప్లంబర్ ఐడి కార్డు మరియు డ్రెస్ కోడ్ వాళ్ళిద్దరి చేతుల మీదుగా ఓపెనింగ్ చేయడం జరిగింది మా యొక్క సమస్యల మీద అలాగే మేము మొన్న లేబర్ కార్డు మరియు డబుల్ బెడ్ రూమ్ సహకరిస్తున్న అధికారులకు మా యొక్క ప్లంబర్ ను అర్థం చేసుకున్న కలెక్టర్ గారు ఇల్లు లేని వాళ్లకు డబుల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ ఇల్లు అర్హత



కల్పిస్తామని ప్లంబర్ సోదరులకు భరోసా కల్పించారు అలాగే ఇక్కడ ప్లంబర్ సంఘానికి సిరిసిల్ల లో ఎక్కడ గుంట భూమున్న కనిపిస్తామని మరియు కమిషనర్ గారు ప్లంబర్ సోదరులందరికీ మండలాల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు ప్లంబర్ కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ప్లంబర్ తరఫు న ధన్యవాదాలు చెప్పుకుంటూ ఈరోజు అధ్యక్షుల మాకు సహకరించి అధికారులకు మేమూ ఇరోజు కృతజ్ఞత గా మీటింగు



నిర్వహించడం జరిగింది అధ్యక్షుని రాజ కుమార్ నమ్మకం పైన ఉంచి ప్లంబర్ మీటింగ్ విజయవంతం చేసుకోవడం జరిగింది ప్లంబర్ సోదరులు నాకున్న సమస్యల పైన ఏడు గ్యారెంటీ ల పైన అలాగే టెక్నీషియన్ గా గుర్తించాల్సింది అని ఆరోజు ఏడు రోజులపాటు నిరసన దీక్ష చేయడం జరిగింది ఇప్పటివరకు అధ్యక్షుడు రాజ్ కుమార్ మరియు దేవరాజు ముకుందం రాజేశం మరియు అజీము మహేందర్ చేతుల మీదుగా ప్లంబర్ సభ్యులకు ఐడి కార్డులు ఇవ్వడం జరిగింది

# డబ్బు రాజకీయాల జబ్బును వదిలిస్తాం..

•రాజ్యాధికారమే టీఆర్పీ అంతిమ లక్ష్యం..
•తీన్మార్ మల్లన్న పాదయాత్రను విజయవంతం చేద్దాం..
•బహుజనుల రాజ్యాధికారంతోనే సామాజిక తెలంగాణ.
•రాజ్యాధికార యాత్రకు మద్దతుగా బైక్ ర్యాలీ..
•జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ..

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19:
తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ నాయకత్వంలో భీమారం మండల అధ్యక్షులు దెబ్బెట శంకర్, మండల ప్రధాన కార్యదర్శి తగరం రాజ్ కుమార్ ల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం రోజున ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. రాజ్యాధికారమే అంతిమ



లక్ష్యంగా ఈ ర్యాలీని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ మాట్లాడుతూ..
తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న, రాజ్యాధికారమే లక్ష్యంగా రాజ్యాధికార పాదయాత్రని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రాజ్యాధికార ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తూ, ఎవరంతో వారికంత వాటా అందించేందుకు ఈ యాత్రను మంచిర్యాల జిల్లావ్యాప్తంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాజ్యాధికారం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలను కొనసాగించే దిశగా జిల్లా నాయకత్వం, మండల నాయకత్వం పనిచేస్తుందని స్పష్టం చేసారు. వచ్చేది బీసీల రాజ్యమే అని, తీన్మార్ మల్లన్న నాయకత్వంలోనే బహుజనుల రాజ్యాధికారాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేసారు. డబ్బు రాజకీయాల జబ్బును వదిలించి, ప్రజా రాజకీయాలను ప్రజలకు అందించేందుకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ పనిచేస్తుందని వివరించారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపిస్తూ, ప్రజలను చైతన్యం చేస్తూ, రాజ్యాధికారం దిశగా అడుగులు వేస్తామని తెలిపారు. తీన్మార్ మల్లన్న నాయకత్వంలోనే రాజ్యాధికారం సాధిస్తామనే విషయాన్ని ప్రజలకు స్పష్టం చేసారు. బీసీ ఉద్యమాన్ని నీరు కార్చేందుకు దొరల్లదెగ్గర ఊడిగం చేస్తున్న కొంతమంది బీసీ ఉద్యమ ద్రోహులను ఉపేక్షించేది లేదని, రానున్న రోజుల్లో ప్రజలే వారికి బుద్ది చెబుతారని హెచ్చరించారు. అగ్రవర్ణ నాయకుల రాజకీయ ఆధిపత్యాన్ని అంతం చేసి, రాజ్యాధికారాన్ని ప్రజలకు అందిస్తామని స్పష్టం చేసారు. తీన్మార్ మల్లన్న చేస్తున్న ఈ "రాజ్యాధికార యాత్రకి" మద్దతు తెలిపి, బహుజన వర్గాలు కలిసికట్టుగా ముందుకు రావాలని, రాజ్యాధికార సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పడాల శివతేజ, మహమ్మద్ లతీఫ్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్, ప్రక్రియను వేగవంతం చేయాలి,

•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19:
ఎస్.ఐ.ఆర్, ప్రక్రియలో భాగంగా డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శనివారం జిల్లాలోని హాజీపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ విచారణలు పూర్తైన కేసులకు సంబంధించిన డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసేందుకు



అవసరమైతే సెలవు రోజుల్లోనూ కార్యాలయ సిబ్బంది విధులు నిర్వహించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేసి, ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం హాజీపూర్ తహసీల్దార్‌తో కలిసి ముల్కల్ల గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తపల్లి హామ్లెట్ సందర్శించి రీ-సర్వే



ప్రక్రియ ప్రారంభంలో భాగంగా చేపడుతున్న గ్రామ సరిహద్దుల నిర్ధారణ పనులను పరిశీలించారు. గ్రామ సరిహద్దుల నిర్ధారణ, రీ-సర్వేకు సంబంధించిన పనులను నిబంధనల ప్రకారం సమన్వయంతో చేపట్టి, ప్రక్రియను సక్రమంగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జన వేడుకలు.

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19:
పినపాక మండలం, గోపాలరావుపేట గ్రామంలో పంచమ రాత్రులు ముగించుకొని వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. బుస్సి తులసమ్మ జ్ఞాపకార్థంగ కుమారుడు బుస్సి శ్రీనివాసరావు - యశోద దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తాగునీటి సదుపాయం బొలిశెట్టి ప్రభాకర్ కల్పించారు. స్వామివారికి జలగం వెంకన్న దంపతులు లడ్డు బాహకరించడం జరిగింది. నిమజ్జన వేడుకల్లో భాగంగా గణపతి లడ్డు వేలంపాటలోరూ. 14,000 లకు గోరంట్ల మహేష్ దంపతులు,కలశం రూ. 3,500 లకు నాగుల రాజు దంపతులు దక్కించుకున్నారు. ఈ పూజా



కార్యక్రమాల్లో గణేష్ ఉత్సవ కమిటీ కొంపెల్లి సంతోష్, గాదుదుల దిలీప్ కుమార్, వల్లెపు సంపత్, సూర నరసింహారావు, గంగరబోయిన రామకృష్ణ, ఊడుగుల రామచంద్రు, అనిపెద్ది బ్రదర్స్ (జంజం బ్రదర్స్), రేసు కోటేశ్వరరావు, డొంకెన సాంబశివరావు , గాడిదల లింగమల్లు, గాదుదుల



సతీష్ ,కోరం భూషణం, నల్రా ఉమేష్, జలగంఅశోక్, శ్రీను, పురుషోత్తం, కొంపెల్లి మల్లేష్ , చిన్న నాగేష్ , ఊడుగుల వెంకటేష్, తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. చిన్నా పెద్దల సమక్షంలో డప్పు సప్పుళ్ల నడుమ దారెల్లి చిరంజీవి డీజే పాటలకు చిందులు వేస్తూ విఘ్నేశ్వరుడి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# భీమారం మండల స్థాయి సమీక్ష సమావేశం,





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19:
భీమారం మండల స్థాయి సమీక్ష సమావేశాన్ని భీమారం మండల ఎంపీడీవో కార్యాలయంలో శనివారం రోజున నిర్వహించారు, భీమారం మండలం స్థాయి సమీక్ష సమావేశానికి మంచిర్యాల జిల్లా వ్యవసాయ అధికారి భీమారం మండల ప్రత్యేక అధికారి సురేఖ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, ఈ సమీక్ష సమావేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పై వివిధ శాఖల అధికారులు వారి శాఖలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న కార్యక్రమాలపై సభలో చదివి వినిపించారు, ఈ సందర్భంగా భీమారం మండల స్థాయి సమీక్ష సమావేశంలో సర్పంచులు దాసరి మణిదీప్, మడే మల్లేష్, అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు, గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై తమకు సమాచారం ఇవ్వకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని, కోరారు, భీమారం మండలం ప్రత్యేక అధికారి సురేఖ, మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ పరిధిలోని అంశాలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఏదైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీణ, తహసిల్దార్ ఏం. సదానందం, వ్యవసాయ అధికారి ఏ. సుధాకర్, ఐకెపి ఎపిఎం గడ్డం శ్రీనివాస్ గౌడ్, మండల విద్యాధికారి శ్రీనివాసరావు, హౌసింగ్ ఏ ఈ, రుచిత, ఇరిగేషన్ ఏ ఈ నాగ శిల్ప, వివిధ గ్రామాల సర్పంచులు దుర్గం తిరుపతి, ఆకు దారి వీరయ్య, మాడే మల్లేష్, చేగొండ కుమార్, దాసరి మణిదీప్, పోతాం సమ్మన్న, దర్శనాల ప్రమీల, పెద్దల రూప, పాల్గొన్నారు

# మండల గ్రంథాలయాన్ని పరిశీలించిన చైర్మన్ పసుపులేటి వీరబాబు.



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19:
శిథిలావస్థకు చేరిన గ్రంథాలయ భవనానికి ఐటీడీఏ నిధుల ద్వారా సుమారు 30 లక్షల రూపాయలతో నూతన భవనానికి త్వరలో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ పసుపులేటి వీరబాబు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,పినపాక మండలంలో శనివారం పర్యటనలో భాగంగా గ్రంథాలయ భవనాన్ని చైర్మన్ పసుపులేటి వీరబాబు, సెక్రటరీ కరుణ కుమారి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గోడిశాల రామనాథం తో కలిసి



పరిశీలించిన అనంతరం గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అనువైన వాతావరణం కల్పించేలా ఆధునిక సౌకర్యాలతో గ్రంథాలయ భవనాన్ని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం గ్రంథాలయ ఆవరణలో స్థానిక సర్పంచ్ అరిగెల అలివేలు, ఉప సర్పంచ్ బోడ తిరుపతయ్య తో కలిసి మొక్కలను నాటడం జరిగింది. నూతన గ్రంథాలయ భవనం అందుబాటులోకి వస్తే పుస్తక పఠనంతో పాటు పోటీ పరీక్షల అభ్యర్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని , పాఠకుల అవసరాలకు అనుగుణంగా పుస్తకాలు, దినపత్రికలు, మ్యాగజైన్లు, డిజిటల్ వనరులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, పుస్తక ప్రియులు కోరుతున్నారు. నిధులు మంజూరైన వెంటనే భవన నిర్మాణ పనులు ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ పర్యటనలో లైబ్రేరియన్ రుక్మిణి, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ క్రాప్ సర్వేలో రైతులు పంట వివరాలు నమోదు చేసుకోవాలి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19:
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని సమస్త గ్రామాల రైతులు ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ క్రాప్ సర్వేలో తమ వానాకాలం పంటల వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు. డిజిటల్ క్రాప్ సర్వేలో పంటల వివరాలు నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ధాన్యం విక్రయించడంతో పాటు పత్తిని సీసీఐకి విక్రయించే అవకాశం ఉంటుందని తెలిపారు. అందువల్ల మండలంలోని రైతులందరూ సర్వేకు సహకరించి తమ పంట వివరాలను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని కోరారు. ఎల్కతుర్తి మండలంలోని 13 రెవెన్యూ గ్రామాల్లో 13 మంది క్రాప్ సర్వే వాలంటీర్లు పంటల వివరాలను నమోదు చేస్తున్నారని అధికారులు తెలిపారు. రైతులు



సంబంధిత క్రాప్ సర్వే వాలంటీర్లకు సహకరించి తమ పొలాల్లో సాగు చేస్తున్న పంటల వివరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా శనివారం ఎల్కతుర్తి రెవెన్యూ గ్రామ పరిధిలోని చింతలపల్లి, పెంచికల్‌పేట, సూరారం గ్రామాల్లో డిజిటల్ క్రాప్ సర్వే జరుగుతున్న తీరునుఅధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు పున్నం చందర్, బాబు, క్రాప్ సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

# పింఛన్ దరఖాస్తుదారుల పరిశీలన ప్రారంభం.

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19:
పినపాక మండలం, భూపాలపట్నం గ్రామంలో శనివారం కొత్తగా చేయూత పింఛన్‌కు దరఖాస్తు చేసుకున్న వారి వివరాల వెరిఫికేషన్ నిర్వహించారు. పీఆర్ ఏఈ వంశీ, సర్పంచ్ స్వప్న, ఉపసర్పంచ్ శిరీషతో కలిసి ఇంటింటి సర్వే చేపట్టారు. దరఖాస్తుదారుల అర్హత, కుటుంబ పరిస్థితులు, సంబంధిత వివరాలను పరిశీలించారు. వెరిఫికేషన్ ప్రక్రియలో భాగంగా అధికారులు ఇంటివద్దే వివరాలు నమోదు చేస్తున్నట్లు పీఆర్ ఏఈ వంశీ తెలిపారు. అర్హులైన వారికి పింఛన్ అందేలా



ప్రక్రియ కొనసాగుతోందన్నారు . వెరిఫికేషన్ సమయంలో ఎవరికి ఎటువంటి నగదు చెల్లించవద్దని ఈ సందర్భంగా ఎంపీడీవో సంకీర్త్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అరుణ శ్రీ, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలోని 4వ వార్డులో మతసామరస్యానికి ప్రతీకగా వినాయక నిమజ్జనం...

**•పెద్ద ఎత్తున పాల్గొన్న హిందూ ముస్లిం సోదరులు..**



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19:**
మండల కేంద్రంలోని 4వ వార్డులో మతసామరస్యానికి ప్రతీకగా వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు,మతసామరస్యం అంటే మాటలలో చెప్పడం కాదు ఆచరణలో చూపించడమేనని నాలుగవ వార్డు ప్రజలు చాటిచెప్పారు,వినాయక నిమజ్జన వేడుకలలో హిందూ,ముస్లిం సోదరులు పరస్పరం పాల్గొని సోదర భావం గౌరవానికి అద్దం పట్టారు,మతాలకు అతీతంగా సాగిన నిమజ్జన వేడుకలు వార్డులో నెలకొన్న సామాజిక ఐక్యతకు నిదర్శనంగా నిలిచాయి,వినాయక విగ్రహాన్ని నిమజ్జనానికి భక్తి శ్రద్దలతో ఊరేగింపుగా వెళుతున్న సమయంలో వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,ముస్లిం సోదరులు సైతం నిమజ్జన కార్యక్రమంలో భాగస్వాములై హిందూ సోదరులకు సహకరించారు,పరస్పరం ఆత్మీయంగా పలకరించుకుంటూ ఆనందోత్సాహాల మధ్య నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు,దీనితో నాలుగవ వార్డులోని హిందూ ముస్లిం ఐక్యత స్ఫూర్తి మండలంలోని చర్చానియశగా మారింది,అనంతరం యువజన నాయకులు బైరం గోపి,షైక్ రఫీ భాయ్ వినాయకునిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతూ పండుగలు మతాల మధ్య దూరాలను పెంచేవిగా కాకుండా మనుషులను దగ్గర చేసే వేదికలుగా ఉండాలని నాలుగవ వార్డులో ఈ సంవత్సరమే కాకుండా ప్రతి సంవత్సరం కూడా వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున హిందూ,ముస్లింలు కలిసి నిర్వహించడం తమ ప్రాంతంలో ఉన్న సోదర భావానికి ప్రత్యక్ష నిదర్శనమని మతాలు వేరైనా మనమంతా సోదర భావంతో ఉండాలని ఒకరి పండుగను మరొకరు గౌరవించుకోవడం మరియు కష్టసుఖాల్లో పరస్పరం అండగా ఒకరినొకరు నిలబడాలని సమాజంలో శాంతి సౌభ్రాతృత్వం కొనసాగాలంటే పరస్పర గౌరవం అవగాహన అత్యంత అవసరమని అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా ముందుకు సాగితే ప్రాంత అభివృద్ధితో పాటు ప్రశాంత వాతావరణం మరింత బలోపేతం అవుతుందని ముఖ్యంగా యువత మతసామరస్యాన్ని సామాజిక బాధ్యతను చాటే కార్యక్రమాల్లో ముందుండటం సానుకూల పరిణామమని విభేదాలకు చోటు లేకుండా యువత ఐక్యతకు వారధిగా నిలవాలని అన్నారు,అలాగే ఎలినినో ప్రభావంతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తొలగి పంటలు సమృద్ధిగా ఉండాలని రైతుల కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని అలాగే మండల ప్రజలు వినాయక నిమజ్జన వేడుకలను భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో హిందూ సోదరులు,ముస్లిం సోదరులు,భక్తులు,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వినాయక మండపంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**•భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. కొండ లక్ష్మణ్ దాతృత్వంతో మహా అన్నదానం**



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19:**
జగిత్యాల పట్టణంలోని వినాయక మండపాల్లో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కె.ఎల్. గ్రూప్ ఆఫ్ సంస్థల అధినేత కొండ లక్ష్మణ్ ఆధ్వర్యంలో వినాయక మండపంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.
ఉత్సవాల్లో భాగంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి అనంతరం మహా హారతి చేపట్టారు. భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీతో పాటు దాత కొండ లక్ష్మణ్ సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.
ఈ కార్యక్రమంలో యువకులు కిట్టు, సంజయ్, అజయ్, విజయ్, గంగాధర్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కొండ లక్ష్మణ్ మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు

# ప్రభుత్వాసుపత్రిలో ఘనంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం





**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19:**
తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యురాలు రామలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు పిట్ట అరుణ్, అల్లాడ అరుణకుమారి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి, పరిశుభ్రతతో పాటు ప్రకృతి పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్రజలు, ఆసుపత్రి సిబ్బంది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.
అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో భాగంగా ప్రతి నెలా ఒకసారి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. పరిశుభ్రమైన పరిసరాలు, ప్రకృతి పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో డాక్టర్ ఝాన్సీ రాణి, డాక్టర్ వైశాలి, హెడ్ నర్స్ విమల, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాస ఉత్సవాల్లో అవగాహన కార్యక్రమం.



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19:**
పినపాక మండలం,ఉప్పాక గ్రామపంచాయతీలో పోషణ మాస ఉత్సవాల సందర్భంగా సెక్టార్ సూపర్‌వైజర్ కె. అనురాధ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్యవంతమైన పిల్లల తల్లులు, పోషణ లోపం ఉన్న పిల్లల తల్లుల మధ్య అనుభవాల పంచుకునే కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలకు పోషకాహారం అందించడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ఇంటివద్ద పాటిస్తున్న మంచి పోషణ పద్ధతులు, పిల్లల ఆరోగ్యం--పరిశుభ్రతపై తల్లులకు అవగాహన కల్పించారు. పోషణ లోపం ఉన్న పిల్లల తల్లులకు అవసరమైన సూచనలు, కౌన్సెలింగ్ అందించడంతో పాటు, అవసరమైన పిల్లలను ఆరోగ్య, పోషణ సేవలకు అనుసంధానం చేసే అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా తల్లులు తమ పిల్లల పోషణకు సంబంధించి పాటిస్తున్న పద్ధతులు, అనుభవాలను పరస్పరం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సుభద్ర, పాఠశాల సిబ్బంది, పిల్లల తల్లులు, విద్యార్థులు, అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణకు మరో అవకాశం : తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి.



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19:**
ఓటర్ల జాబితాలో కొత్తగా పేర్ల నమోదు, పేర్ల మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ తీరును తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. శనివారం పినపాక మండలం,
ఏడూళ్ల బయ్యారం గ్రామపంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఓటర్ల వివరాల్లో ఎలాంటి తప్పులు లేకుండా దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన సవరణలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడూళ్ల బయ్యారం పంచాయతీ కార్యదర్శి సంధ్య, బీఎల్ఓ జి.రమాదేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ, సీఎస్‌సీల్లో ఎరువుల బుకింగ్ సదుపాయం

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19:**




హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి
మండలంలోని రైతుల సౌకర్యార్థం మీసేవ, కామన్ సర్వీస్ సెంటర్ల (సీఎస్‌సీ) ద్వారా ఎరువులను బుక్ చేసుకునే అవకాశం కల్పించినట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు.కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ ఫర్టిలైజర్ యాప్ ద్వారా ఎరువుల బుకింగ్ సదుపాయం కల్పించినప్పటికీ, కొందరు రైతులు యాప్‌లో బుకింగ్ చేసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అనువుగా మీసేవ, సీఎస్‌సీలలో ఎరువుల బుకింగ్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు.రైతులు సమీపంలోని మీసేవ లేదా సీఎస్‌సీ కేంద్రాలకు వెళ్లి ఎరువులను బుక్ చేసుకోవచ్చని, ఇందుకు రూ.15 ఛార్జీ చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.రైతులందరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న భాగ్యలక్ష్మి టీచర్

**•సాయిరెడ్డిగూడ పాఠశాలకు సమయపాలనతో ఆదర్శంగా నిలుస్తున్న ఉపాధ్యాయురాలు**




**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19:**
విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు సమయపాలనకు ప్రాధాన్యతనిస్తూ విధులు నిర్వహిస్తున్న సాయిరెడ్డిగూడ పాఠశాల ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది.
పాఠశాల సమయం ఉదయం 9:00 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా, భాగ్యలక్ష్మి టీచర్ ప్రతిరోజూ 8:45 గంటలలోపే పాఠశాలకు చేరుకుని విధులకు హాజరవుతున్నారని స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. సమయపాలనతో పాటు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ బోధన అందిస్తున్న ఆమె సేవలను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వినాయక నవరాత్రుల ముగింపు సందర్భంగా నిర్వహించనున్న వినాయక నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి చింత చెరువు వద్ద చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ గార్లతో కలిసి మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ పరిశీలించారు.





**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19:**
ఈ సందర్భంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న పారిశుధ్య పనులు, విద్యుత్, తాగునీరు, నిమజ్జన ప్రదేశంలో మౌలిక వసతులు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి చైర్‌పర్సన్ అధికారులు, కలెక్టర్ మరియు ఎస్పీకి వివరించారు.
నిమజ్జన కార్యక్రమం సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, కౌన్సిలర్లు బొల్లారపు స్వప్న గిరిధర్, బదుగు పద్మ రాజేందర్, జుంబర్తి గంగాలక్ష్మి రాజ్ కుమార్, సీఐ కరుణాకర్, ఫైర్, విద్యుత్, మత్స్య, ఆర్అండ్‌బీ తదితర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బొల్లంపల్లిలో చేయూత పెన్షన్ల పరిశీలన..

**•అర్హులందరికీ పెన్షన్ అందేలా చర్యలు**



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19:**
వెల్దండ మండలం బొల్లంపల్లి గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ సత్తూరి ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో చేయూత పెన్షన్ల వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్, ఇరిగేషన్ ఏఈ మాల్యా నాయక్ పాల్గొని నూతన చేయూత పెన్షన్ల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు.అర్హత కలిగిన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి అన్నపూర్ణ, వార్డు సభ్యులు ధన్సింగ్ నాయక్, అందోజు శిరీష శ్రీనివాసచారి, మాజీ వార్డు సభ్యులు మండలి వెంకటయ్య, చక్రపాణి.వినోద్. పరమేష్. తదితరులు పాల్గొన్నారు.

# గుండె జబ్బుతో బాధపడుతూ పురుగుల మందు తాగి వృద్ధురాలి మృతి

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19:**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కేశవపూర్ గ్రామానికి చెందిన అబ్బనవెన ఎల్లమ్మ (75) గుండె సంబంధిత అనారోగ్యంతో బాధపడుతూ పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందారు.పోలీసుల వివరాల ప్రకారం.. ఎల్లమ్మ కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు.ఇటీవల గుండె జబ్బు తీవ్రం కావడంతో గుండెకు నీరు చేరి ఆయాసం పెరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది ఈ నెల 18న ఉదయం 6 గంటల సమయంలో ఇంట్లో గుర్తుతెలియని పురుగుల మందు తాగారు. అనంతరం కుటుంబ సభ్యులకు విషయం తెలియజేయడంతో వెంటనే వరంగల్ ఎంజీఎం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అదే రోజు సాయంత్రం 6.50 గంటలకు ఎల్లమ్మ మృతి చెందినట్లు డ్యూటీ వైద్యులు కుటుంబ సభ్యులకు తెలిపారు.మృతురాలి కుమార్తె ముల్కలపెల్లి స్వరూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్కతుర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# దేవీపట్నం మండల పరిషత్ ప్రజాప్రతినిధులకు వీడ్కోలు పలికిన మండల అధికారులు

**దేవీపట్నం, సెప్టెంబర్ 19, (విజన్ ప్రభ:)**
దేవీపట్నం మండల ప్రజా పరిషత్ ఆఖరి సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షులు కుంజం మురళి అధ్యక్షతన దేవీపట్నం మండల ప్రధాన కేంద్రమైన ఇందుకూరుపేటలోని వెలుగు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికిమండలంలోని 14 పంచాయతీల ఎంపీటీసీలు, వైస్ ఎంపీపీలు హాజరయ్యారు. ప్రభుత్వం ద్వారా అమలవుతున్న వివిధ పథకాలపై మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్, వైద్య ఆరోగ్య, రెవెన్యూ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రస్తుత పథకాలు, గత సమావేశంలో చర్చించిన అంశాలపై ఎంతవరకు ప్రగతి సాధించారనే వివరాలను అధికారులు తెలియజేశారు.దేవీపట్నం మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల పదవీకాలం సెప్టెంబర్ 23, 2026 నాటితో ముగియనున్న నేపథ్యంలో ఎంపీడీఓ ఎస్. సాల్మన్ రాజు ఆధ్వర్యంలో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్ అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు, జడ్పీటీసీ సభ్యులను శాలువాలు,పూలమాలలతో ఘనంగా సత్కరించారు. వారి పదవీకాలానికి గుర్తుగా మెమెంటోలను, బహుమతులను ఎంపీడీఓ, తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ అభివృద్ధి అధికారుల చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ కుంజం మురళి తన పదవీకాలంలో పూర్తి చేసిన వివిధ పనుల వివరాలను తెలిపి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర కూడా తన పదవీకాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు శిరసం సత్యవేణి, వైస్ ఎంపీపీలు నందూరి లక్ష్మీ కుమారి, గారపాటి మురళీకృష్ణ, తహసీల్దార్ కె. సత్యనారాయణ, ఎంపీడీఓ కార్యాలయపరిపాలనాధికారి ఎం. వెంకటేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ డి.వి. శ్రీనివాస్, ఇతర మండల స్థాయి అధికారులు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.






# వలిగొండలో చేయూత పించన్ల ఇంటింటి పరిశీలన

## ఎంపీడీఓ జి. జలంధర్ రెడ్డి



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,**
వలిగొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డి చేయూత పింఛన్ దరఖాస్తుదారుల ప్రతి ఒక్కరి నివాసానికి స్వయంగా వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు.అదే సమయంలో ప్రాథమిక పాఠశాలను కూడా తనిఖీ చేసి, హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించి, పిల్లలతో మాట్లాడారు.అనంతరం వలిగొండలో వివాదంలో ఉన్న స్థలాన్ని సందర్శించి, ఆ సమస్యను అత్యంత ప్రాధాన్యతగా పరిష్కరిస్తామనిలబ్ధిదారులకు తెలియజేశారు.ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో వలిగొండ ఉప సర్పంచ్ మలుగ మాధవి వెంకటేష్ గ్రామ పంచాయతీ కార్యదర్శి షేక్ రసూల్ వార్డు సభ్యులు బత్తిని నగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డి 23 న దేవీపట్నం మండలం పర్యటన

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,**
దేవీపట్నం మండలంలోని పోలవరం నిర్వాసిత గ్రామాల్లో ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డి ఈ నెల 23న పర్యటించనున్నట్లు జేఏసీ నాయకులు పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ పర్యటన బోడిగూడెం, పెరగసానిపాడు, డి. రావిలంక ఆర్ అండ్ ఆర్ కాలనీల్లోని ప్లేగ్రౌండ్లో మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు కొనసాగుతుందని, పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్వాసితులందరితో సమావేశమై వినతులు స్వీకరిస్తారని పేర్కొన్నారు.
ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ, దేవీపట్నం మండల పరిధిలోని 42 గ్రామాల పోలవరం నిర్వాసితులందరూ తప్పనిసరిగావినతిపత్రాలు, సంబంధిత ఆధారాలతో ఈ నెల 23న హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర, మండల నాయకుడు యలగాడ నాగేశ్వరరావు, భారత్ ఆదివాసీ పార్టీ స్టీరింగ్ కమిటీ జిల్లా ప్రచార కార్యదర్శి చవలం విద్యాసాగర్ పాల్గొన్నారు.

# గణనాథుని చెంతకు సర్పంచ్ దంపతులు.. ప్రత్యేక పూజలు

**కారేపల్లి, సెప్టెంబర్ 19 ( విజన్ ప్రభ):**
ఖమ్మం జిల్లా సింగరేణి మండల కేంద్రంలో భాగ్యనగర్ తండా 3 వ వార్డు పరిధిలోని ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన ప్రాంగణంలో ఏర్పాటుచేసిన బాల గణపతిని శనివారం భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్--సుమ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా బాల గణపతికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన సర్పంచ్ దంపతులు అనంతరం ప్రసన్నాంజనేయ స్వామివారిని దర్శించుకుని అభిషేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, విఘ్నాలు తొలగిపోయి ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని స్వామివారిని ప్రార్థించారు.
అదేవిధంగా రైతుల పంటలు సమృద్ధిగా పండి, మంచి దిగుబడులు సాధించి రైతు కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని కోరుకున్నట్లు సర్పంచ్ దంపతులు తెలిపారు. బాల గణపతి ఆశీస్సులతో గ్రామంలో శాంతి, సౌభాగ్యాలువెల్లివిరియాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో వినాయక మాలధారులు జయంత్, చరణ్, ఆనంద్, ప్రకాష్, వినాయక్, అశోక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# భక్తి వైభవంగా వినాయక శోభాయాత్ర

## శోభాయాత్రలో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,**
కారేపల్లి వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించిన వినాయక శోభాయాత్ర కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ శోభాయాత్రలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, గణపతి ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. శోభాయాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని గణపతి నామస్మరణతోఉత్సాహంగా ముందుకు సాగారు.

# సేవా నగర్ గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజ



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,**
మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని స్థానిక సేవా నగర్ గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుని మండపం వద్ద మహిళలచే కుంకుమ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సేవా నగర్తో పాటు మరిపెడ కు చెందిన పలువురు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలను నిర్వహించి కార్యక్రమాన్నివిజయవంతం చేశారు.ఈ సందర్భంగా సేవా నగర్ వినాయక అసోసియేషన్ సభ్యులు రెంటాల యాకయ్య,ములక అన్వేష్,సేవా నగర్ పెద్దలు పాల్గొన్నారు.మరిపెడ మున్సిపల్ కేంద్రంలో సేవా నగర్ గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఏడు గంటలకి వినాయకుని వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు,సేవా నగర్ ప్రజలు, మరిపెడ ప్రజలు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంచేయాలారని అసోసియేషన్ సభ్యులు పిలుపునిచ్చారు.

# కోదాడ మెగా జాబ్ మేళాలో మెరిసిన కరివిరాల మోడల్ స్కూల్ విద్యార్థులు.



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,**
నడిగూడెం కోదాడ పట్టణంలోని సీసీ రెడ్డి కళాశాలలో రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో, స్థానిక ఎమ్మెల్యే కోదాడ పద్మావతి రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో కరివిరాల తెలంగాణ మోడల్ స్కూల్ & జూనియర్ కాలేజ్ విద్యార్థులుకె.త్రిష,ఎం.పృథ్వి లు తమ ప్రతిభను చాటారు.ఈ మెగా జాబ్ మేళాలో పాఠశాల తరఫున పాల్గొన్న ఇద్దరు విద్యార్థులు పలు ప్రముఖ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలను సాధించడం పట్ల పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఒక్కో విద్యార్థికి మూడు చొప్పున కంపెనీల నుంచి ఉద్యోగ అవకాశాలు రావడం అభినందనీయమని పాఠశాల ప్రిన్సిపల్ పేర్కొన్నారు.విద్యార్థుల ప్రతిభను గుర్తించి ఉద్యోగ అవకాశాలు కల్పించిన సంస్థలకు పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.పాఠశాల ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి వొకేషనల్ ట్రైనర్ మధు ఉద్యోగ అవకాశాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగాఅభినందించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని ప్రశంసించారు.

# కొద్దిపాటి వర్షానికి రహదారిపై నీటిమయ పట్టించుకోని అధికారులు

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,**
అనంతగిరి మండల కేంద్రంలో ప్రధాన కుడలిలో వేనేపల్లి చంద్రరావు ముఖద్వారం వద్ద కొద్దిపాటి వర్షానికి రహదారిపై నీటి నిలువ ఉండడంతో ప్రయాణించే ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. రహదారి నిర్మాణం విస్తీర్ణ పనులలో భాగంగా అనంతగిరి గ్రామ ప్రధాన కూడలిలో రహదారి నిర్మాణం ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టా రీతిగా నిర్మాణ పనులు చేసినట్లు ప్రయాణికులు వాపోతున్నారు. కొద్దిపాటి వర్షానికి రహదారిపై

# ఇదిగో కొంచెం విస్తృతంగా, పత్రికా శైలిలో:

## ఓయూసీపీ దాసు పాల్గొన్న కార్యక్రమం



**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (trinet NEWS):**
ఓయూసీపీ దాసు పాల్గొన్న కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. కార్యక్రమానికి పలువురు ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు హాజరై తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా పరస్పర సహకారం, ఐక్యతతో ముందుకు సాగాలని పలువురు సూచించారు.కార్యక్రమంలో పాల్గొన్న ఓయూసీపీ దాసు మాట్లాడుతూ సమాజంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయడం ముఖ్యమని తెలిపారు. యువత సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డీసీసీ కార్యదర్శి బోదాస్ నరసింహతో పాటు గిరి, సుదర్శన్, వెంకటేష్, గోవింద్, సాయి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా నాయకులు పరస్పరం అభినందనలు తెలుపుకొని, భవిష్యత్తులో కూడా ప్రజా ప్రయోజన కార్యక్రమాలను సమన్వయంతో కొనసాగించాలని పేర్కొన్నారు.
కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలతో సందడి నెలకొంది. పలువురు స్థానికులు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం

**నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్**



హాలియా: హాలియా పట్టణంలోని పేరూరు రోడ్డులో శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కొత్తమాసు శ్రీనివాస్, కొత్తమాసు కృష్ణమూర్తి, కొత్తమాసు సాయిబాబు హనుమాన్ చాలీసా పారాయణంతో పాటు భజనలు నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.
కార్యక్రమంలో కమిటీ సభ్యులు బచ్చు సతీష్, బచ్చు వెంకన్న, సముద్రాల అరవింద్, పొట్లుముత్తు వెంకటేష్, పోలిశెట్టి మహేష్, ఉప్పల శ్రీను, నోముల మహేష్, కర్నాటి గురునాథం, రవీందర్, కుక్కడపు సంతోష్, అక్కి నాగరాజు, బచ్చు విశ్వనాథ్, పామిడి శివన్నారాయణతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# మట్టి గణపయ్యను దర్శించుకున్న పోలా సైదులు గుప్తా



నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్
హాలియా: హాలియా పట్టణంలోని పేరూరు రోడ్డులో శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన మట్టి గణపయ్యను అనుముల మండల ఆర్యవైశ్య అధ్యక్షులు పోలా సైదులు గుప్తా దర్శించుకున్నారు.ఈ సందర్భంగా గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మట్టి గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్న శ్రీ లక్ష్మీ గణపతి యూత్ సభ్యులను ఆయన అభినందించారు.
కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ గణపతి యూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

**డ్రైనేజీలను వెంటనే క్లియర్ చేయాలి..**
**ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి**
**అత్యవసర పరిస్థితులకు వేగంగా స్పందించాలి: సీఎస్ సంజయ్ జాజు**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,**



సెప్టెంబర్ 19: రాష్ట్రంలో భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు సంబంధిత అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని మూడు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, పోలీస్ కమిషనరేట్ల ఉన్నతాధికారులతో వర్షాల నేపథ్యంలో చేపట్టిన ముందస్తు చర్యలు, సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు.
వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో ఉండాలని సీఎస్ ఆదేశించారు. ప్రధాన రహదారులు, లోతట్టు ప్రాంతాలు, డ్రైనేజీ వ్యవస్థలను నిరంతరం పర్యవేక్షించాలని, నీరు నిలిచే ప్రాంతాల్లో డ్రైనేజీలను వెంటనే క్లియర్ చేయాలని సూచించారు. వర్షాల కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే వేగంగా స్పందించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.
తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ సమాచారం ప్రకారం, భారీ వర్షాల నేపథ్యంలో రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, మేడ్చల్--మల్కాజిగిరి, నాగర్‌కర్నూల్, నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు/ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. గంటకు 40 కిలోమీటర్ల వరకు ఉపరితల గాలులు వీచే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు, ఫీల్డ్ సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సీఎస్ ఆదేశించారు.

త్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

ఆదివారం సెప్టెంబర్ 20,2026

www.trinetnews.com

# ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో స్వచ్ఛ గ్రామాల నిర్మాణం

**•ఎంపీడీఓ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం**





స్వచ్ఛత సేవా కార్యక్రమాల్లో భాగంగా ఎల్కతుర్తి మండలంలోని భావుపేట గ్రామంలో శనివారం భారీ శ్రమదానం, స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్, సీఈఓ, డీఆర్డీఓ, డీపీఓ ఆదేశాల మేరకు ఎంపీడీఓ విజయ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు చేపట్టారు.భావుపేట ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన శ్రమదానంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, సిబ్బంది పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు.అనంతరం స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ విజయ్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత సేవా కార్యక్రమాలు, శ్రమదానాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ కార్యక్రమాల్లో భాగస్వాములై గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని కోరారు.జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ ప్రతినిధి సంపత్ కుమార్ మాట్లాడుతూ చిన్నారుల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరిలో స్వచ్ఛతపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ్, సర్పంచ్, ఎంపీఓ గణపతి, ఏపీఓ అనిత, ఈసీ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ ప్రతినిధి సంపత్ కుమార్, మహిళలు, పంచాయతీ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మదాపురంలో ఎస్.ఐ.ఆర్ హియరింగ్‌పై గ్రామసభ

**•326, 327 పోలింగ్ కేంద్రాల పరిధిలో నిర్వహణ హాజరైన అధికారులు గ్రామస్థులు**



నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం మహమ్మదాపురం గ్రామంలో 326, 327 పోలింగ్ కేంద్రాల పరిధిలో సర్ హియరింగ్‌కు సంబంధించిన గ్రామసభ నిర్వహించారు.గ్రామంలో నిర్వహించిన ఈ గ్రామసభకు అధికారులు సంబంధిత సిబ్బంది గ్రామస్థులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్ హియరింగ్‌కు సంబంధించిన అంశాలను గ్రామస్థులకు వివరించారు. సంబంధిత ప్రక్రియలో భాగంగా గ్రామస్థుల నుంచి అభ్యంతరాలు సూచనలు అభిప్రాయాలను స్వీకరించారు. ఓటర్ల జాబితా అర్హతలు నమోదైన వివరాలకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు లేదా మార్పులు ఉంటే వాటిని అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.గ్రామసభలో పాల్గొన్న అధికారులు ప్రజల సందేహాలను విని వారి నుంచి వచ్చిన అభ్యంతరాలు మరియు సూచనలను నమోదు చేసుకున్నారు.ప్రజలు తమ వివరాలను పరిశీలించుకుని అవసరమైన సవరణలు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు.గ్రామస్థులు కూడా గ్రామసభలో చురుకుగా పాల్గొని తమకు సంబంధించిన అంశాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ప్రజల భాగస్వామ్యంతో ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన వివరాలను పారదర్శకంగా పరిశీలించేందుకు గ్రామసభ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.మహమ్మదాపురం గ్రామంలోని 326, 327 పోలింగ్ కేంద్రాల పరిధిలో నిర్వహించిన ఈ గ్రామసభ ప్రశాంత వాతావరణంలో కొనసాగింది.సంబంధిత అధికారులు సిబ్బంది గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో గోలి శ్రీనివాసరెడ్డి జోరు

**•కపటం లేని మహారాజుగా గోలి శ్రీనివాసరెడ్డి**
**•శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పుంజుకున్న బిఆర్ఎస్ పార్టీ కలిసి వస్తున్న యువత,వచ్చే ఎన్నికలకు సిద్ధమైన కార్యకర్తలు**
**•రాష్ట్ర రాజకీయాలకే కెసిఆర్ అడుగుజాడలో ముందడుగు**



రాష్ట్ర రాజకీయాలలో తన వంతు కృషి చేయడమే కాకుండా,కల్వకుర్తి నియోజకవర్గంలో తన లెవెల్ లో బిఆర్ఎస్ పార్టీ ని బలోపేతం చేస్తున్న, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గా గోలి శ్రీనివాసరెడ్డికి ఎనలేని ప్రజాదరణ లభిస్తుందని చెప్పుకోవచ్చు,ఆయనకు మండల స్థాయి సీనియర్ నాయకులు,యువ కార్యకర్తల మద్దతు అభిమానం ఎక్కువ ఉండటం ఆయన నాయకత్వానికి చిహ్నమని చాలామంది అభిప్రాయపడుతున్నారు, రాబోయే రోజులలో కల్వకుర్తి నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా చూడాలని చాలామంది అభిప్రాయపడుతున్నారు, ప్రస్తుతం ఉన్న అధికార పార్టీపై ప్రజలలో అసంతృప్తి ఎక్కువ రావడంతో గోలి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే కావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు, ఆపద అన్నవారికి తమ వంతు సేవ చేయటం, పదవులు లేకున్నా పనులు చేసి పెడుతూ, తోటి వారినే కాకుండా గ్రామస్థాయి కార్యకర్తలకు సైతం మర్యాద ఇస్తూ కష్టాలు తెలుసుకుంటారనే అభిమానం ప్రజలలో దండిగానే ఉందని తెలుస్తుంది, పార్టీ అధిష్టానం పిలుపు మేరకు రాష్ట్ర రాజకీయాలలో తన వంతు కృషి చెయ్యటం పార్టీపై ఆయనకున్న ప్రేమ తెలుస్తుంది కెసిఆర్ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన రాబోయే ఎన్నికలలో కల్వకుర్తి నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయనున్నట్లు తెలుస్తుంది, ఇప్పటికే పూర్తిస్థాయిలో నియోజకవర్గాన్ని చుట్టూ ముడుతూ ప్రజల సమస్యల గురించి అడిగి తెలుసుకుంటూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు,ఈ మేరకు ప్రతి ఒక్క కార్యకర్త బాధ్యతగా వ్యవహరిస్తూ పార్టీ బలోపేతానికి పాటుపడాలని గోలి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు

# వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి వెంకటేష్ గౌడ్






కూకట్పల్లి ఎల్లమ్మ బండ పరిసర ప్రాంతాల్లో వినాయక చవితి శుభసందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ మరియు శంషిగూడ డివిజన్ల పరిధిలోని పీజేఆర్ నగర్, మొగలమ్మ కాలనీ, జయశంకర్ కాలనీ, సాయి చరణ్ కాలనీ, మాధవినగర్, అనసూయమ్మ మహంకాళి నగర్, ఉజ్జయిని మహంకాళి నగర్, మొగలమ్మ కాలనీ, పీజేఆర్ నగర్ ఫేస్ 1, జయశంకర్ కాలనీ, ఆల్విన్ కాలనీ ఫేస్ 2, చక్రధరి కాలనీ, తులసి నగర్ 2, సాయి నగర్ వెస్ట్, చంద్రమ్మ నగర్ కాలనీలలో కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను ఉమ్మడి అల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సందర్శించి, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం వినాయక కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమాన్ని వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా ప్రారంభించి, భక్తులకు అన్న ప్రసాదాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్విన్ కాలనీ మరియు శంషిగూడ డివిజన్ ప్రజలందరూ వినాయక చవితి పండుగను కలిసి కట్టుగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వినాయక కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సేవా పక్వాడ్‌లో విద్యార్థులకు చేయూత

**•మల్లపురాజుపల్లి పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ**



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా పక్వాడ్ కార్యక్రమాల్లో భాగంగా నాంపల్లి మండలం మల్లపురాజుపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు.ఏపీవో వట్టికోటి రాములు సహకారంతో స్వామి వివేకానంద ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేవైఎం నాంపల్లి మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్ విద్యార్థులకు బ్యాగులను అందజేశారు.ఈ సందర్భంగా నాంపల్లి సతీష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ సేవలో నిరంతరం కృషి చేస్తూ భారతదేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు.విద్యార్థులకు అండగా నిలవడం వారిని ప్రోత్సహించడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలగోని శ్రీకాంత్ గౌడ్ బోల్గం శేఖర్ పాలగోని ముత్యాలు కలగోని జగన్ పంగ లింగస్వామి చరణ్ గౌడ్ శ్రీను సార్ రాజు సార్ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుని దర్శించుకున్న దావ వసంత సురేష్



మోరపల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయంలో కొలువుదీరిన గణనాథుని జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు.
ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొని, గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పత్తి రెడ్డి మైపాల్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఓబీ ప్రతిపాదనకు బ్రేక్.. ఆర్‌యూబీపై సర్వేకు శ్రీకారం

**•400 కుటుంబాలకు ఊరట.. ఇళ్లకు నష్టం లేకుండా ప్రత్యామ్నాయ మార్గంపై కసరత్తు**



ఓల్డ్ మల్కాజిగిరి, బాల సరస్వతి నగర్, లక్ష్మీ సరస్వతి నగర్, సర్దార్ పటేల్ నగర్, దుర్గా నగర్, కృష్ణ సాయి కాలనీ, హైదర్ నగర్ ప్రాంతాల మీదుగా ఓల్డ్ మల్కాజిగిరి మెయిన్ రోడ్డు నుంచి అప్పర్‌గూడ మెయిన్ రోడ్డు వరకు ప్రతిపాదించిన ఆర్ఓబీ నిర్మాణంతో సుమారు 400 కుటుంబాల నివాసాలు ప్రభావితమయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.
బాధిత కుటుంబాల అభ్యంతరాల నేపథ్యంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానికులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలి ని కలిసి సమస్యను వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రైల్వే, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు.
ఆర్ఓబీ నిర్మాణం వల్ల నివాస ప్రాంతాలకు నష్టం కలగకుండా ప్రత్యామ్నాయంగా ఆర్‌యూబీ నిర్మాణాన్ని పరిశీలించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. దీంతో హైదర్ నగర్ ప్రాంతంలో మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు.
బాధిత కుటుంబాల ఇళ్లకు నష్టం కలగకుండా చిన్నచిన్న మార్పులు, చేర్పులతో ఆర్‌యూబీ నిర్మాణానికి అనుకూలమైన మార్గాన్ని పరిశీలిస్తున్నారు. సమస్యపై స్పందించి అధికారులతో సమన్వయం చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పరశురాం రెడ్డి, చిన్న యాదవ్, శ్రీనివాస్ గౌడ్, ఎస్.పీ. నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు రాములు, శ్రీకాంత్‌తో పాటు వివిధ కాలనీలకు చెందిన నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం



మోరపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛతా హి సేవ -- 2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వచ్ఛ భారత్ అంశంపై వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహించారు.
పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గ్రామ సర్పంచ్ కట్ట రాజేందర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరిశుభ్రత, పరిసరాల స్వచ్ఛత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగరాజం, వార్డు సభ్యులు కొక్కుల గణేష్, కే. తిరుపతి, సంకోజి శారద శేఖర్, ఆరోగ్య సహాయకులు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కుంకుమ పూజలు

**•పాల్గొన్న సుహాసినిలు**




(కోహెడ ప్రసాదరావు)
కరీంనగర్ బొమ్మనపల్లి గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. సోమవారం రోజు వినాయక చవితి పర్వదినమున ప్రతిష్టించిన ఇక్కడి వినాయక విగ్రహం కు నిత్యం పూజాధి కార్యక్రమాలతో నవరాత్రి ఉత్సవాలు ఘనంగాను వైభవంగాను కొనసాగుతున్నాయి. శనివారం రోజున ఉదయం వినాయకునికి ప్రత్యేక పూజల తో పాటు గౌరీదేవికి కుంకుమార్చనలు నిర్వహించారు. పురోహితుడు డాక్టర్ రామక మోహన్ శర్మ ఆధ్వర్యంలో కుంకుమ పూజ కార్యక్రమంలో సుహాసినిలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆధ్యాత్మిక పరమైన వాతావరణంలో ఉత్సవాలు పండుగ వాతావరణం మురిపిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ హరీష్, గ్రామ పెద్దలు లింగారెడ్డి తదితరుల ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు కొనసాగుతుండగా మహిళలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ పోషణ మాసంలో భాగంగా మోరపల్లిలో వివిధ కార్యక్రమాలు



జగిత్యాల రూరల్ మండలంలోని మోరపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలలో జాతీయ పోషణ మాసంలో భాగంగా ఆరోగ్యవంతమైన పిల్లల తల్లులు, పోషణ లోపం ఉన్న పిల్లల తల్లుల మధ్య అనుభవాల పంచుకునే సమావేశాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆరోగ్యవంతమైన పిల్లల పెంపకం, పోషకాహారం, పిల్లల ఆరోగ్య పరిరక్షణపై తల్లులు తమ అనుభవాలను పరస్పరం పంచుకున్నారు. అనంతరం గర్భిణీ మహిళలకు సీమంతం, ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన, మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్ట రాజేందర్, ఉప సర్పంచ్ అగునూరి గంగరాజం, వార్డు సభ్యులు కొక్కుల గణేష్, కుర్మా తిరుపతి, గ్రామ కార్యదర్శి హుమేరా, వైద్యురాలు అనూష, ఆరోగ్య కార్యకర్త శ్రీశైల, ఆరోగ్య కార్యకర్త శిరీష, సమగ్ర శిశు అభివృద్ధి సేవల పథకం పర్యవేక్షకురాలు లావణ్య, అంగన్వాడీ ఉపాధ్యాయులు సంకోజి పద్మారాణి, జమున, శైలజ, ఆశా కార్యకర్త హేమలత, గర్భిణీలు, చిన్నారుల

# మధుయాస్కీ, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వర్గీయుల మధ్య తోపులాట



హైదరాబాద్: సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన.. జీవో నం.118 ప్రకారం ఇళ్ల క్రమబద్ధీకరణ ధ్రువపత్రాల జారీ కార్యక్రమంలో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ నేత మధుయాస్కీ వర్గాల పరస్పర నినాదాలతో ఘర్షణ వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ , బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట జరగడంతో పోలీసులు రంగంలోకి దిగి ఇరు వర్గాలను చెదరగొట్టారు. ధ్రువపత్రాల పంపిణీ

# పోర్షే కంపెనీలో 4 వేలకు పైగా ఉద్యోగాల కోత!

జర్మనీకి చెందిన ప్రముఖ కార్ల తయారీ సంస్థ ఫోక్స్‌వ్యాగన్ మరోసారి ఉద్యోగాల కోతకు సిద్ధమైంది. తన అనుబంధ పోర్షేలో భారీగా లేఆఫ్స్ ప్రకటించనుంది. దాదాపు 4 వేలకు పైగా ఉద్యోగులకు ఉద్వాసన పలకనున్నట్లు జర్మనీకి చెందిన ఓ వార్తాపత్రిక వెల్లడించింది. ఆర్థిక పరమైన సమస్యలే ఇందుకు కారణంగా తెలుస్తోంది.
పోర్షేలో సుమారు 4,100 మంది ఉద్యోగులను తొలగించాలని ఫోక్స్‌వ్యాగన్ సూపర్‌వైజరీ బోర్డు ప్రతిపాదించినట్లు సమాచారం. దాదాపు 803.8 మిలియన్ డాలర్ల (సుమారు రూ.7,715.81 కోట్లు) ఆర్థిక లోటును అధిగమించేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సదరు పత్రిక పేర్కొంది. అయితే, జులై నెలలో కంపెనీ మేనేజ్‌మెంట్ ఇప్పటికే ప్రతిపాదించిన 9 వేల ఉద్యోగాల కోతలకు ఇవి అదనం అని తెలిపింది. చైనాలో కార్ల విక్రయాలు క్షీణించడం, ఎలక్ట్రిక్ వాహనాల వ్యూహంలో మార్పులు రావడంతో పోర్షే కంపెనీ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఫోక్స్‌వ్యాగన్ గ్రూప్ తమ వార్షిక లాభాల అంచనాలను కూడా గణనీయంగా తగ్గించుకోవడం గమనార్హం.




## డిస్నీ నూతన సీటీఓగా కరణ్‌దీప్ ఆనంద్



ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ డిస్నీ నూతన చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్‌గా కరణ్‌దీప్ ఆనంద్‌ను నియమించింది. క్యారక్టర్.ఏఐ సంస్థ సీఈఓగా పనిచేసిన ఆయన అక్టోబర్ 2న నూతన బాధ్యతలు స్వీకరిస్తారని డిస్నీ వెల్లడించింది. సీటీఓతోపాటు కొత్తగా సృష్టించిన సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గానూ ఆయన కొనసాగుతారని తెలిపింది.
మౌలిక సదుపాయాలు, వినియోగదారుల సాంకేతికత, కృత్రిమ మేధ వంటి భిన్న రంగాల్లో కరణ్‌దీప్‌కు విశేష అనుభవం ఉందని, తమ సీనియర్ నాయకత్వ బృందంలో మరో కీలక సభ్యుడిగా ఉంటారని డిస్నీ వెల్లడించింది. మైక్రోసాఫ్ట్, ఫేస్‌బుక్, బ్రెక్స్ తదితర సంస్థల్లో సుదీర్ఘకాలం పాటు పనిచేసిన కరణ్‌దీప్.. బ్యాచిలర్ డిగ్రీని ఐఐఐటీ హైదరాబాద్ (×××ు ౧ఎ౧వతీఖుఝు౧)లోనే పూర్తి చేశారు.

## మరోసారి బ్యాంకుల దేశవ్యాప్త సమ్మె.. ఖాతాదారులకు ఎస్‌బీఐ కీలక అలర్ట్!




బ్యాంకు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బ్యాంకు యూనియన్లు మరోసారి దేశవ్యాప్త సమ్మెకు సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ ఖాతాదారులకు కీలక అడ్వైజరీ జారీ చేసింది. సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజుల పాటు యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (ఖఖీదీఖ) సమ్మె ప్రతిపాదన విషయాన్ని గుర్తు చేసిన ఎస్‌బీఐ.. ఖాతాదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచిస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టింది.
సమ్మె కాలంలో అత్యవసర బ్యాంకింగ్ సేవలను అందించేందుకు తాము అన్ని విధాలా ప్రయత్నిస్తున్నామని తెలిపింది. నగదు అవసరాల కోసం ఏటీఎంలు, డిపాజిట్ వెండింగ్ మెషిన్లను వినియోగించుకోవాలని ఖాతాదారులకు సూచించింది. ప్రత్యామ్నాయంగా తమ కస్టమర్ సర్వీస్ పాయింట్లనూ వినియోగించుకోవాలని తెలిపింది. ఇంటర్నెట్ బ్యాంకింగ్, యోనో, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ, ఇతర డిజిటల్ వేదికలు యథావిధిగా అందుబాటులో ఉంటాయని తెలిపింది. వినియోగదారులకు కలుగుతున్న అసౌకర్యానికి చింతిస్తున్నట్లు పేర్కొంది.
ప్రభుత్వ రంగ బ్యాంకులు విలీనమవుతున్నాయా?నిజమిదే!
వారానికి ఐదు రోజుల బ్యాంకింగ్ విధానం అమలు సహా పలు డిమాండ్లపై యూఎఫ్‌బీయూ ఈ నెల 11న సమ్మె చేపట్టిన విషయం తెలిసిందే. ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉద్యోగుల సమ్మెతో బ్యాంకు కార్యకలాపాలు దేశ వ్యాప్తంగా స్తంభించాయి. అయితే, తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకపోతే సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో మరోసారి సమ్మె చేస్తామని గతంలోనే హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే 28 నుంచి మరోసారి ఉద్యోగులు సమ్మెకు సన్నద్ధమవుతున్నారు. అప్పటికీ కేంద్రం దిగిరాకపోతే అక్టోబర్ 26 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామంటూ ఇప్పటికే బ్యాంకు యూనియన్లు ప్రకటించాయి.



## ఆ పదవి నుంచి మంత్రిని తొలగించండి: ఆర్బీఐ

మహారాష్ట్ర మంత్రి బాబాసాహెబ్ పాటిల్‌తోపాటు మరో ఏడుగురిని లాతూర్ డీసీసీ బ్యాంక్ డైరెక్టర్ల పదవుల నుంచి తొలగించాలని భారతీయ రిజర్వ్ బ్యాంకు (=దీ×) ఆదేశాలు జారీ చేసింది. పదేళ్ల పదవీకాల పరిమితిని మించిన నేపథ్యంలో ఈమేరకు చర్యలు తీసుకుంది. బాబాసాహెబ్ పాటిల్.. ఉప ముఖ్యమంత్రి సునేత్ర పవార్ నాయకత్వంలోని ఎన్సీపీకి చెందిన నేత. బ్యాంకు సభ్యుడు సతీశ్ జాదవ్ దాఖలు చేసిన పిటిషన్‌పై బాంబే హైకోర్టు ఔరంగాబాద్ బెంచ్ జారీ చేసిన ఆదేశాల మేరకు ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకుంది.
క్రెడిట్ నివేదికలో మాయా రుణం
బ్యాంకింగ్ చట్టాల ప్రకారం.. జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల (ణజజదీం) డైరెక్టర్ల పదవీకాలం గరిష్ఠంగా పదేళ్లు ఉంటుంది. ఈ ఏడాది మేలో సతీశ్ జాదవ్ ఇదే అంశాన్ని లేవనెత్తి.. లాతూర్ డీసీసీ బ్యాంక్‌కు చెందిన ఎనిమిది మంది డైరెక్టర్లను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ ఆర్బీఐ చీఫ్ జనరల్ మేనేజర్‌కు ఫిర్యాదు చేశారు. అయితే.. ఆర్బీఐ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో.. జూన్‌లో బాంబే హైకోర్టును ఆశ్రయించారు. ఆరు వారాల్లోగా దీనిపై చర్యలు తీసుకోవాలని న్యాయస్థానం ఆగస్టు 3న ఆదేశించడంతో.. ఆర్బీఐ ఈమేరకు చర్యలు తీసుకుంది.

## ఇవే నా చివరి ఆసియా గేమ్స్ కావొచ్చు: స్టార్ షట్లర్



భారత స్టార్ షట్లర్ హెచ్.ఎస్. ప్రణయ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుతం జరుగుతున్న ఆసియా క్రీడలే తనకు చివరివి కావొచ్చని తెలిపాడు. "మరో నాలుగేళ్ల తర్వాత ఇదే స్థాయిలో ఆడుతానో లేదో తెలీదు. బహుశా ఇవే నా చివరి ఆసియా క్రీడలు కావొచ్చు. ప్రస్తుతం శారీరకంగా, మానసికంగా బాగానే ఉన్నా. ఇటీవల వియత్నాం ఓపెన్‌లోనూ కొంతకాలం తర్వాత మంచి ప్రదర్శన చేశాను. గత ఆసియా క్రీడల్లో స్వర్ణాన్ని తృటిలో చేజార్చుకున్నాం. ఈసారి ఫైనల్‌కు చేరి బంగారు పతకం గెలుస్తామని ఆశిస్తున్నా" అని ప్రణయ్ చెప్పుకొచ్చాడు.
అయితే 2028లో లాస్‌ఏంజెలెస్‌లో జరిగే ఒలింపిక్స్ ఆశలను మాత్రం అతడు వదులుకోలేదు. "ఎల్‌ఏ 2028ఏ నా లక్ష్యం. రాబోయే ఏడాదిన్నర వరకు గట్టిగా ప్రయత్నిస్తా. ఒలింపిక్స్‌కు వెళ్లే అవకాశం ఉందని అనిపిస్తే కొనసాగుతా. లేకపోతే ఆ తర్వాత తుది నిర్ణయం తీసుకుంటా. కిదాంబి శ్రీకాంత్ కోర్టులో చూపిస్తున్న పట్టుదల నాకు స్ఫూర్తినిస్తోంది. అతన్ని చూస్తుంటే గర్వంగా ఉంది. నేనూ అలా ఆడగలననే నమ్మకం వస్తుంది" అని పేర్కొన్నాడు. డబుల్స్ స్టార్ ఆటగాడు చిరాగ్ శెట్టి (జష్ట్రఅతీఖుస్త్ర) మాట్లాడుతూ.. "నిరుడు రజతం సాధించాం. గతాన్ని పక్కనపెట్టి ఈసారి అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తాం. కోర్టులో చెలరేగే పులుల్లా ఆడి.. దేశానికి బంగారు పతకం అందిస్తాం. రాబోయే పది రోజుల కోసం ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా" అని పేర్కొన్నాడు.

## ఆసియా గేమ్స్.. మను భాకర్ భావోద్వేగం




ఆసియా గేమ్స్ ప్రారంభోత్సవ వేడుకల వేళ భారత్ షూటర్ మను భాకర్ భావోద్వేగానికి గురయ్యింది. ఇటీవల మృతి చెందిన తన కోచ్ జస్పాల్ రాణా లేని లోటు కనిపిస్తోందంటూ కన్నీరు పెట్టుకుంది. ప్రారంభోత్స వేడుకల్లో భాగంగా కబడ్డీ స్టార్ పవన్ షెహ్రావత్‌తో కలిసి భారత జట్టుకు పతాకధారిగా వ్యవహరించిన మను భాకర్.. ఆ తర్వాత మీడియాతో మాట్లాడింది. "ఇలాంటి ప్రఖ్యాత ఈవెంట్ జరుగుతున్న వేళ.. జస్పాల్ సార్ లేకపోవడం బాధగా ఉంది. ఈ రోజంతా చాలా భారంగా గడిచింది. నా జీవితంలో ఆయన లేని లోటు పూడ్చలేనిది" అని తెలిపింది.
ఆసియా గేమ్స్ ప్రారంభోత్సవం.. ఫొటోలు
ఈ ఏడాది జూన్‌లో జస్పాల్ రాణా కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్ కప్‌లో భాగంగా జర్మనీ నుంచి భారత్‌కు తిరిగివస్తుండగా రాణా అనారోగ్యానికి గురయ్యారు. విమానం దిగిన వెంటనే ఆయన్ను దిల్లీలోని ఆసుపత్రిలో చేర్చగా..చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. పారిస్ ఒలింపిక్స్‌లో రెండు కాంస్యాలు గెలిచిన మను బాకర్‌కు రాణా వ్యక్తిగత కోచ్‌గా వ్యవహరించారు. కాగా, మను భాకర్ ఆసియా క్రీడల్లో పాల్గొనడం ఇది మూడోసారి. 2022 ఆసియా క్రీడల్లో 25 మీటర్ల పిస్టల్ టీమ్ విభాగంలో ఈషా సింగ్, రిథమ్ సాంగ్వాన్‌తో కలిసి బంగారు పతకం సాధించింది. తాజా గేమ్స్‌లో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్, 25 మీటర్ల పిస్టల్, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్స్‌లో బరిలోకి దిగేందుకు సిద్ధమైంది.

## వైజాగ్‌పై అమరావతి ఈ ఛాంపియన్స్ విజయం

అమరావతి: మహిళల ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఔ్ఱూఖూ) తొలి సీజన్ ప్రారంభం అయింది. మంగళగిరి స్టేడియంలో అమరావతి ఈ ఛాంపియన్స్, వైజాగ్ ఫైర్ బర్డ్స్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో వైజాగ్ ఫైర్ బర్డ్స్‌పై అమరావతి ఈ ఛాంపియన్స్ జట్టు 17 పరుగుల తేడాతో నెగ్గింది. తొలుత అమరావతి ఈ ఛాంపియన్స్ 20 ఓవర్లలో 163/4 పరుగులు చేసింది. ఆ జట్టులో రంగలక్ష్మి (102) శతకంతో చెలరేగింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన వైజాగ్ 146/6 స్కోరుకే పరిమితమైంది.



# ‘గుడ్ బాయ్స్’ మోషన్ పోస్టర్ రిలీజ్.. క్రేజీ గ్యాంగ్‌కు లీడ్‌గా వెన్నెల కిశోర్

ప్రముఖ కమెడియన్, నటుడు వెన్నెల కిశోర్ పుట్టినరోజు సందర్భంగా ‘గుడ్ బాయ్స్’ మేకర్స్ .. ఈ సినిమా ఎంటర్‌టైనింగ్ మోషన్ పోస్టర్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను అధికారికంగా విడుదల చేశారు. రాఘవ్ కథను అందిస్తూ డైరెక్ట్ చేస్తోన్న ఈ సినిమాను సూర్య గుణ్ణం, వివేక్ ఇనంపూడి, నవ్య శశాంక్ కనకమేడల నిర్మిస్తున్నారు. ఫస్ట్ లుక్ చూస్తుంటే ‘గుడ్ బాయ్స్’ సినిమా ఫుల్ కామెడీ, కడుపుబ్బా నవ్వించే సన్నివేశాలు, ఊహించని అడ్వెంచర్లతో ప్రేక్షకులను మెప్పించబోతున్నట్లు తెలుస్తోంది. ఇందులో వెన్నెల కిశోర్ ఓ క్రేజీ గ్యాంగ్‌ను లీడ్ చేస్తూ తనదైన కామెడీతో అలరించనున్నారు.

ఇటీవల ఈ చిత్రం నుంచి విడుదలైన ‘కజిన్స్ ఆర్ కమింగ్’ ప్రమోషనల్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. సినిమాలోని ప్రధాన నటీనటులతో రూపొందించిన ఈ వీడియోలోని ఫన్నీ సన్నివేశాలు, విభిన్నమైన క్యారెక్టర్లు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇప్పుడు విడుదలైన మోషన్ పోస్టర్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. ఇందులో మొత్తం గ్యాంగ్‌ను స్టైలిష్‌గా, ఫుల్ గందరగోళంగా ఉన్న సెటప్‌లో పరిచయం చేశారు. ‘వీళ్లు హీరోలు కాదు.. అసలు హీరోలకు దగ్గరగా కూడా రారు. కానీ విలన్లను ఎదుర్కొనేంత పిచ్చి ఉన్నవాళ్లు మాత్రం వీళ్లే’ అనే ట్యాగ్‌లైన్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ ఒక్క లైన్‌తోనే సినిమా ఎంత ఫన్‌ఫుల్‌గా, వెరైటీగా ఉండబోతుందో అర్థమవుతోంది.

టాలీవుడ్‌లో తన కామెడీతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వెన్నెల కిశోర్ మరోసారి తనదైన కామెడీ టైమింగ్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకుంటున్నారు. మోషన్ పోస్టర్‌లో ఆయన చుట్టూనే మొత్తం సందడి, గందరగోళం కనిపిస్తోంది. దీన్ని బట్టి ఆయన పాత్ర నవ్వులు పంచడంతో పాటు, అందరికీ నచ్చేలా, ఎప్పుడు ఏం చేస్తాడో ఊహించలేని విధంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. వెన్నెల కిశోర్‌తో పాటు మంచి టాలెంట్ ఉన్న నటీనటుల బృందం ఉండటంతో ‘గుడ్ బాయ్స్’ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా అలరించేందుకు సిద్ధమవుతోంది. ఊహించని స్టైల్లో ఉండే కామెడీ, గందరగోళం కలగలిసి ఈ సినిమా ప్రేక్షకులకు కావాల్సిన వినోదాన్ని అందించనుంది.

ఈ సినిమాలో వెన్నెల కిశోర్, శృతి సోధి, రవి రాజా, వివా హర్ష, వామ్సీ గౌడ్, గుండు సుదర్శన్, జోషి జోష్ క్రియేషన్స్, హైపర్ ఆది, రఘుబాబు, కిరణ్ మాచా, ఢీ పండు, రమణ భార్గవ్, అశ్విని అయ్యలూరు తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఎనర్జిటిక్ మోషన్ పోస్టర్ ఇప్పటికే సినీ ప్రియుల్లో ఆసక్తిని పెంచింది. పోస్టర్‌లోని వెరైటీ లుక్, కలర్‌ఫుల్ ప్రజెంటేషన్, ఎంటర్‌టైనింగ్ కాన్సెప్ట్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. దీంతో ‘గుడ్ బాయ్స్’ సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.

రాఘవ్ కథను అందించి దర్శకత్వం వహిస్తోన్న ‘గుడ్ బాయ్స్’.. నవ్వులు, స్నేహం, ఫుల్ కామెడీతో ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించే కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోంది. ఈ సినిమాకు గౌతమ్ గోవిందరాజన్ సినిమాటోగ్రాఫర్‌గా, శ్రీచరణ్ పాకాల సంగీత దర్శకుడిగా, సీనియర్ ఎడిటర్ మార్తాండ్ కె. వెంకటేష్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు.



సూర్య గుణ్ణం, వివేక్ ఇనంపూడి, నవ్య శశాంక్ కనకమేడల నిర్మిస్తున్న ఈ సినిమాకు అర్జున్ రాజా దాసరాజు సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. వెన్నెల కిశోర్‌లోని పూర్తి కామెడీ యాంగిల్‌ను, ఆయన మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను ప్రేక్షకులకు అందించేలా ‘గుడ్ బాయ్స్’ ఫుల్ ఫన్‌తో కూడిన ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.

**నటీనటులు:**

వెన్నెల కిషోర్, శృతి సోధి, రవి రాజా, వైవా హర్ష, వామ్సీ గౌడ్, గుండు సుదర్శన్, జోషి జోష్ క్రియేషన్స్, హైపర్ ఆది, రఘుబాబు, కిరణ్ మచ్చ, ఢీ పండు, రమణ భార్గవ్, అశ్విని అయలూరు తదితరులు

**సాంకేతిక వర్గం:**

రచన, దర్శకత్వం: రాఘవ్
నిర్మాతలు: సూర్య గుణ్ణం, వివేక్ ఇనంపూడి, నవ్య శశాంక్ కనకమేడల
కో ప్రొడ్యూసర్: అర్జున్ రాజా దాసరాజు
సినిమాటోగ్రఫీ: గౌతమ్ గోవింద్రాజన్
సంగీతం: శ?రీచరణ్ పాకాల
ఎడిటర్: మార్తాండ్ కె.వెంకటేశ్
పి.ఆర్.ఒ: వంశీ కాకా
మార్కెటింగ్: హౌస్‌ఫుల్ మీడియా

# నటకిరిటీ రాజేంద్ర ప్రసాద్ చేతులు మీదుగా ‘ముగ్గురు కోతులు’ చిత్రం నుంచి ‘కోకో కొకొరొకో’ పాట విడుదల





జీఎస్‌ఆర్ క్రియేషన్స్ సమర్పణలో, స్కై ఫ్లేర్ నెట్‌వర్క్స్ సహ సమర్పణలో శోభారాణి గరిమెల్ల నిర్మాణంలో కార్తీక్ గరిమెల్ల తెరకెక్కించిన చిత్రం ‘ముగ్గురు కోతులు’. ఈ మూవీలో తేజ కొండపల్లి, గణేష్ బొడ్డ, దేవాన్ష్ ముఖ్య పాత్రలను పోషించగా.. వర్షిక పాశం హీరోయిన్‌గా నటించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్, పాటలు అన్నీ కూడా ఆడియెన్స్‌లో ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేశాయి. తాజాగా మాస్ ఆడియెన్స్‌కి నచ్చే మంచి ఐటం నంబర్‌ను విడుదల చేశారు.

నటకిరిటీ రాజేంద్ర ప్రసాద్ ‘ముగ్గురు కోతులు’ చిత్రం నుంచి ‘కో కో కొకొరొకో’ అంటూ సాగే స్పెషల్ ఐటం సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ‘ముగ్గురు కోతులు’ చిత్ర బృందానికి తన బెస్ట్ విషెస్ తెలియజేశారు. సినిమా మంచి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

‘కోకో కొకొరొకో’ అంటూ సాగే ఈ పాటకు జగదీష్ అందించిన సాహిత్యం ఎంతో క్యాచీగా ఉంది. సుహాస్ ఇచ్చిన బాణీ అయితే శ్రోతల్ని ఇట్టే ఆకట్టుకునేలా ఉంది. లాస్య ప్రియ ఆలపించిన పాట కుర్రకారుకి ఇన్ స్టంట్‌గా ఎక్కేసేలా ఉంది. ఈ సాంగ్‌లో ముగ్గురు హీరోలు, వారితో పాటు స్టెప్పులు వేసిన నటీమణి, ఆమె అందాలు హైలెట్ కానున్నాయి. వినోద్, రఘు, సాయి కంపోజ్ చేసిన ఈ పాట థియేటర్లో బ్లాస్ట్ కానుంది.

ఎస్. సుహాస్ సంగీతాన్ని అందిస్తున్న ఈ సినిమాకు రాజ్ నోముల కెమెరామెన్‌గా, జమీర్ షేక్ ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా విడుదల చేస్తున్న ప్రతీ పాట శ్రోతల్ని ఆకట్టుకుంటోంది. మున్ముందు మరిన్ని ఆసక్తికరమైన అప్డేట్స్‌తో ప్రేక్షకులను అలరించేందుకు చిత్ర బృందం రెడీగా ఉంది.

నటీనటులు:
తేజ కొండపల్లి, గణేష్ బొడ్డ, దేవాన్ష్, వర్షిక పాశం తదితరులు

సాంకేతిక బృందం:
సమర్పణ : జీఎస్‌ఆర్ క్రియేషన్స్
సహ సమర్పణ : స్కై ఫ్లేర్ నెట్‌వర్క్స్
నిర్మాత : శోభారాణి గరిమెల్ల
దర్శకుడు : కార్తీక్ గరిమెల్ల
కెమెరా : రాజ్ నోముల
సంగీతం : ఎస్. సుహాస్
ఎడిటింగ్ : జమీర్ షేక్
పీఆర్వో : సాయి సతీష్



# పా.రంజిత్ ‘వేట్టువం’.. కోడలు శోభితని ప్రశంసించిన నాగార్జున

పా.రంజిత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక సైన్స్ ఫిక్షన్ యాక్షన్ డ్రామా ‘వేట్టువం’ . ఇటీవల ఈ చిత్రానికి సంబంధించిన ‘వరల్డ్ ఆఫ్ వేట్టువం’ అనే వీడియోను మేకర్స్ రిలీజ్ చేశారు. వి.ఆర్.దినేశ్, ఆర్య, శోభిత ధూళిపాళ్ల ఇందులో ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. నాలుగు నిమిషాల నిడివి ఉన్న ఈ మేకింగ్ వీడియోలో శోభిత పడుతున్న కష్టాన్ని చూసి అగ్ర హీరో నాగార్జున ప్రశంసించారు. మూవీకోసం ఆత్మరక్షణ కళలను నేర్చుకున్న ఆమెను ఉద్దేశించి ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు.

మైండ్ బ్లోయింగ్.. ‘వేట్టువం’ కోసం యుద్ధకళలు నేర్చుకున్న నటీనటులు

“శోభిత.. ఈ సినిమా కోసం నువ్వు చాలా కష్టపడినట్లు కనిపిస్తోంది. వీడియో అద్భుతంగా ఉంది. ఈ సినిమాను చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా” అని నాగార్జున పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఈ సినిమాలో శోభిత ‘రాధి’ అనే పాత్రలో నటిస్తున్నారు. జి.వి.ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి రూపేష్ షాజీ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు. దిలీప్ సుబ్బరాయన్ యాక్షన్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు. మైమ్ గోపి, గురు సోమసుందరం, షబీర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# పెళ్లి.. వ్యామోహం.. ప్రేమ.. కుట్ర: ఆస్కార్ సినిమా స్టోరీ ఇది





ఆస్కార్ పురస్కారాల కోసం ‘ఉత్తమ అంతర్జాతీయ ఫీచర్ ఫిల్మ్’ విభాగంలో భారత్ తరఫున అధికారికంగా ఎంపికై ఆశ్చర్యపరిచింది మరాఠీ చిత్రం ‘గోంధల్’ (+శీఅసష్ట్రుఖశ్రీ). ‘ధురంధర్’ లాంటి భారీ చిత్రాలను వెనక్కునెట్టి మరీ ఈ అవకాశాన్ని సొంతం చేసుకోవడంతో, ఈ సినిమా అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ సందర్భంగా ఇందులోని కథాకథనాలు, ప్రత్యేకతల గురించి చర్చ జరుగుతోంది. మరి వాటి గురించి తెలుసుకుందామా!

గోంధల్ అనేది మరాఠీ గ్రామీణ సంస్కృతితో ముడిపడిన ఓ సంప్రదాయ ప్రదర్శన. శుభకార్యం జరుగుతున్న ఇళ్లలో రాత్రి మొత్తం గోంధల్ కళాకారులు కాగడాలు పట్టుకొని దేవుడిని ఆహ్వానిస్తూ, పాటలు పాడటం, నృత్యాలు చేయడం ఆనవాయితీ. అయితే మరాఠీలో గోంధల్ అనే పదానికి గందరగోళం అనే అర్థం కూడా ఉంది. ఓ గ్రామంలో గోంధల్ నేపథ్యంలో జరిగే కథతో దర్శకుడు సంతోష్ దావఖర్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఒక ఊరిలో సంబరాలతో సందడి నెలకొన్న వేళ.. మనుషుల్లో దాగుండే వ్యామోహం, అసూయ, ప్రేమ, ప్రతీకారం, కుట్రలు ఎలాంటి విపత్కర పరిణామాలకు దారితీశాయన్నది దర్శకుడు ఈ చిత్రంలో ఆవిష్కరించారు.

కథేంటంటే..

అది మహారాష్ట్రలోని ఓ గ్రామం. సంపన్న కుటుంబానికి చెందిన ఆనంద్‌రావ్‌కు, సుమన్ అనే అందమైన యువతితో వివాహం జరుగుతుంది. నూతన వధూవరుల వైవాహిక జీవితం బాగుండాలని కోరుకుంటూ పెళ్లింట గోంధల్ ప్రదర్శన ఏర్పాటు చేస్తారు. చిమ్మచీకటి కమ్ముకున్న రాత్రిపూట ప్రదర్శన కొనసాగుతున్న సమయంలోనే, మనుషుల్లోని వికృత ముఖాలు బట్టబయలవుతాయి.

సుమన్‌కు ఆనంద్‌రావ్‌తో పెళ్లి ఇష్టం లేదని అర్థమవుతుంది. పారిపోవాలన్న ఆలోచనతో ఉంటుంది. మరోవైపు క్రూరుడైన గ్రామపెద్ద కుమారుడు సర్జేరావ్.. సుమన్‌ను గాఢంగా ప్రేమిస్తుంటాడు. కాబోయే గ్రామపెద్దకు భార్య హోదాను అనుభవించాలన్న ఆశతో సుమన్ కూడా సర్జేరావ్ పట్ల ఆకర్షితురాలవుతుంది. ఈ వేడుక ముగిసేలోపు ఎలాగైనా సుమన్‌ను సొంతం చేసుకోవాలన్న కోరికతో సర్జేరావ్ ఉంటాడు. పరిస్థితులను తనకు అనుకూలంగా మార్చుకోవడమెలాగో బాగా తెలిసిన సుమన్, సర్జేరావ్ చూపులకు, మాటలకు సానుకూలంగా స్పందిస్తూ ఉంటుంది. ఈ క్రమంలోనే కథ ఊహించని మలుపు తిరుగుతుంది.

సుమన్ మనస్ఫూర్తిగా ప్రేమించిన సాహెబ్‌రావ్ అనే యువకుడు గోంధల్ ప్రదర్శన కోసం మారువేషంలో ఆ ఇంటికి చేరుతాడు. సాహెబ్‌రావ్‌ను చూసిన సుమన్ అతడితో వెళ్లిపోవాలని నిర్ణయించుకుంటుంది. ఇందుకోసం ఓ కుట్రకు తెరతీస్తుంది. సర్జేరావ్‌తో భర్తను చంపించి, ఆ నేరం అతడి మీద పడేలా చేస్తే, తాను ప్రియుడితో పారిపోయి సంతోషంగా బతకొచ్చని భావిస్తుంది. అయితే సర్జేరావ్ తనను చంపడానికి చూస్తున్న విషయంతో పాటు, సుమన్ ప్రియుడు సాహెబ్‌రావ్ గురించి కూడా ఆనంద్‌రావ్‌కు తెలుస్తుంది. ఆ తరువాత ఏం జరిగిందన్నది ఈ సినిమా కథ. చెడు శక్తులను పారదోలడానికి గోంధల్ కళాకారులు చెప్పే కథల నేపథ్యంలో, మనుషుల్లోని దుర్గుణాలను ఎలాంటి అరమరికలు, ముసుగులు లేకుండా ఆవిష్కరించిన విధానమే ఈ సినిమాను ప్రత్యేకంగా నిలబెట్టింది. ఇళయరాజా సంగీతం ఇందులోని సన్నివేశాలకు మరింత బలాన్నిచ్చింది.

**మూవీగా అజిత్ రేసింగ్ జర్నీ.. ‘గ్లాడియేటర్స్’ ట్రైలర్ చూశారా?**

ప్రధాన పాత్రల్లో ఇషితా దేశ్‌ముఖ్, యోగేశ్ సోహోని, కిశోర్ కదం తదితరులు నటించిన ఈ సినిమా గతేడాది నవంబరు 14న విడుదలైంది. ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ ఆఫ్ ఇండియా చిత్రోత్సవంలో ఈ మూవీకి సిల్వర్ పికాక్ అవార్డు దక్కింది. 120 నిమిషాల నిడివి ఉన్న ఈ సినిమాలో ప్రారంభ సన్నివేశాన్ని సుమారు 28 నిమిషాల పాటు ఒకే షాట్‌గా చిత్రీకరించడం విశేషం.

# ఏదో అలా ముద్దు సీన్ కవర్ చేసేయండి అని అడుగుతున్నారు: రాధికా ఆప్టే

గతంలో తాను చేసిన బోల్డ్ పాత్రల వల్ల, కథలో అవసరం లేకపోయినా తనతో ముద్దు సీన్లు చేయించాలని కొందరు దర్శకనిర్మాతలు యత్నించారని బాలీవుడ్ నటి రాధికా ఆప్టే (ఝుసష్ట్రుఅఝ ూాజుూవ) అన్నారు. తనను కేవలం లోదుస్తులతో ఓ యాక్షన్ సన్నివేశంలో నటించాలని అడిగారని ఆమె గుర్తుచేసుకున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన రాధికా.. సన్నివేశాల ఎంపికపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

“కెరీర్ ప్రారంభంలో కొన్ని సినిమాల్లో నగ్నంగా నటించాను. అది చూసి ‘ఆమె సులభంగా అంగీకరిస్తుందిలే’ అని కొందరు అనుకుంటున్నారు. కానీ, ఇప్పుడు నేను అలాంటివి చేయడంలేదు. మూవీలో సన్నిహిత సన్నివేశాలు ఎందుకు అవసరమో స్పష్టమైన కారణం చెప్పాలని అడుగుతున్నాను. కొందరైతే ‘ఓ 15 సెకన్లు ఏదో అలా ముద్దు సీన్ కవర్ చేసేయండి’ అని అడుగుతున్నారు. అది వింటే నాకు నవ్వొస్తుంది” అని రాధికా పేర్కొన్నారు.

“ఒక సినిమా సెట్‌లో యాక్షన్ సన్నివేశం కోసం షర్టు గుండీలు విప్పేసి నటించగలరా? అని అడిగారు. యాక్షన్ సీన్ అంటే వేగంగా కదులుతాం కాబట్టి కుదరదని చెప్పా. పోనీ కేవలం లోదుస్తులతో అయినా చేయాలని అడిగారు. అసలు దీని ద్వారా ఏం సాధించాలనుకుంటున్నారు? అని నేను వారిని ప్రశ్నించా. ఆ సీన్ చేయడానికి అంగీకరించలేదు. నన్ను అలా అడిగిన వ్యక్తి పేరు చెబితే మీరంతా కచ్చితంగా ఆశ్చర్యపోతారు. ఆ స్థాయి ఉన్న వ్యక్తుల నుంచి అలాంటి మాటలు ఎవరూ ఊహించరు” అని రాధిక చెప్పుకొచ్చారు. కేవలం ప్రాజెక్ట్‌ను హిట్ చేయడానికి నటీమణులను హద్దులు దాటేలా ఒత్తిడి తేవడం సరికాదని ఆమె అన్నారు.

రాధికా ఆప్టే ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతున్న ‘లస్ట్ స్టోరీస్ 3’ (ూబర్ శ్‌శీతీఱవం 3) వెబ్ సిరీస్‌లో నటించారు. ఆమెతో పాటు ప్రముఖ నటులు సిద్ధార్థ్, అదితీరావ్ హైదరీ, కొంకణా సేన్ శర్మ, రాధికా మదన్, విజయ్ వర్మ, అభిషేక్ బెనర్జీ, అలీ ఫజల్ తదితరులు ఇందులో కీలక పాత్రలు పోషించారు.



# కాసాల గ్రామంలో గ్రామ సభలో రచ్చ రచ్చ

### పంచాయతీ నిధులు పక్కదారి...?
### పంచాయతీ నిధులపై సర్పంచి ప్రమేయం ఉందని గ్రామస్తులు ఆరోపణలు
### లక్షల బిల్లు తెలియని లెక్కలు



హత్నూర మండలం కాసాల గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం గ్రామపంచాయతీ నిధుల వినియోగంపై వివాదం నెలకొంది. 2025 26 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన అభివృద్ధి పనుల పేరుతో సుమారు రూ. కొన్ని లక్షల బిల్లులు ఖర్చు చేసినట్లు రికార్డులు నమోదు చేసినప్పటికీ క్షేత్రస్థాయిలో కనిపించడం లేదని గ్రామస్తులు గ్రామ సర్పంచ్ వార్డ్ నెంబర్ లపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గ్రామపంచాయతీ రికార్డుల ప్రకారం వీధి దీపాల కొనుగోలు సింగల్ ఫేస్ మోటార్ల మరమ్మత్తులు కొత్త మోటార్ల కొనుగోలు పెద్ద ఎత్తున లక్షలు ఖర్చు చేశామని అన్నారు. వాటిలో అనేక పనులు గ్రామంలో పూర్తి గా జరగలేదని లేదా అసలు కనిపించడం లేదని ఆరోపించారు. వీధి దీపాల ఫిట్టింగ్ పేరుతో దాదాపు తెలియని లక్షలు రూపాయలు వరకు ఖర్చు చూపించినప్పటికీ గ్రామంలో అనేక వార్డులో ఇప్పటికి వీధి దీపాల ఏర్పాటు జరగలేదని గ్రామస్తులు పేర్కొన్నారు. అలాగే మోటార్ల మరమ్మత్తులుకు ఖర్చు చేసిన కొద్ది రోజులకే కొత్త మోటర్లు కొనుగోలు చేసినట్లు రికార్డులో నమోదు అనుమానాలకు తావిస్తోందని తెలిపారు. గ్రామపంచాయతీ వ్యవహారాల్లో సర్పంచ్ వెంకటేష్ ప్రత్యక్షంగా జోక్యం చేసుకుంటూ నిధుల వినియోగం పనుల అమలులో పోషిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. గత సంవత్సరం కిందట వేసిన సి సి రోడ్డు కు ప్యాంచీలు వేసావని ఎం బి లు రికార్డు తయారు చేశారు. సంబంధం లేని వ్యక్తుల అకౌంట్లో బిల్లులు వేసారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆరోపించారు. ముఖ్యంగా ఆదాయం వచ్చే 12వ వార్డులో తైబజార్ విషయంలో ఎన్నిసార్లు తీర్మానం పెట్టిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ అంశాలను గ్రామసభలో అడుగుతే మౌనంగా ఉంటున్నారని గ్రామ ప్రజలు మండిపడ్డారు. అడ్మిన్ స్త్రటివ్ సాంక్షన్లు టెక్నికల్ సాంక్షన్లు వర్క్ ఆర్డర్ల మేజర్ మెంట్ బుక్స్ ఎం బి లు జిఎస్టి బిల్లులు స్టాక్ రిజిస్టర్ల బ్యాంకు లావాదేవీలు ఫోటోలు తదితర జిల్లా స్థాయి ప్రత్యేక సాంకేతిక కమిటీతో సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరారు. అక్రమాలు జరిగినట్లు తేలితే సంబంధిత ప్రజా ప్రతినిధులు అధికారులు బాధ్యులపై శాఖపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని రికవరీ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్లు గ్రామ రెవెన్యూ పాలన అధికారురీ గ్రామ పెద్దలు యువ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## గణనాధుని సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జాతీయ చేనేత అధ్యక్షులు డాక్టర్ చిక్క దేవదాసు బిఆర్ఎస్ నాయకులు మంద జగన్

గణేష్ నవరాత్రుల మహోత్సవం సందర్భంగా రాచమల్ల కృష్ణమూర్తి క్రాంతి ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాతీయ చేనేత అధ్యక్షులు డాక్టర్ చిక్క దేవదాసు, బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు మెంబర్ మంద జగన్ తో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి



మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చిక్క దేవదాసు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికి ఆ యొక్క గణనాధుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిక్కా దేవదాసు ఉద్యమకారుడు బి ఆర్ ఎస్ సీనియర్ లీడర్ సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మంద జగన్
గ్రేటర్ వారసుగూడ పద్మశాలి సంఘం గౌరవ సలహాదారులు బొమ్మ నరేందర్ అధ్యక్షులు గోలి జనార్ధన్ విశ్వ ఈవెంట్స్ అధినేత హరినాథ్ సీనియర్ జర్నలిస్ట్ మహేష్ని లక్ష్మయ్య పెండెం సంతోష్ బిజెపి సీనియర్ నాయకు లు ప్రసాద్ గణేష్ నిర్వాహకులు శ్రీనివాస్ పుప్పాల శ్రీనివాస్ బిజెపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ (ఐపీఎస్)

వినాయక నిమజ్జనాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. శనివారం హత్నూర మండలం దౌల్తాబాద్,బోర్పట్ల,గ్రామాలలో





నిమజ్జనాలు జరగనున్న చెరువులను సందర్శించి,భద్రత ఏర్పాట్లపై అధికారుల తో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక నిమజ్జనాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. గణేష్ శోభా యాత్ర ల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెరువుల వద్ద భారీ కేడ్స్ ,భద్రతా లైటింగ్, పారిశుద్ధ్య ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారులతో చర్చించి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిమజ్జనం సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హత్నూర తహసిల్దార్ పర్వీన్ షేక్,జిన్నారం ఇన్స్పెక్టర్ రమణ రెడ్డి, హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి తో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## జన్వాడ ఫామ్‌హౌస్‌ను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు

హైదరాబాద్: రంగారెడ్డి జిల్లాలోని జన్వాడ ఫామ్‌హౌస్‌ను నాలాపై కట్టారని.. ఈ నిర్మాణానికి అనుమతులు లేవని ఎంపీ మల్లు రవి ఆరోపించారు. ఫామ్‌హౌస్ ఎవరి పేరుపై ఉందో స్పష్టత లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల బృందం జన్వాడ ఫామ్‌హౌస్ వద్దకు చేరుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. ఫామ్‌హౌస్ భూములను పరిశీలించడంతోపాటు అక్రమాల గురించి ప్రజలకు తెలియజేయాలనే ఇక్కడికి వచ్చామన్నారు.

## గణపతి మండపాన్ని సందర్శించిన దిల్ రాజు





సికింద్రాబాద్ మోండా మార్కెట్ లోని టకార బస్తీ లో సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ కుటుంబం ఏర్పాటు చేసిన 'అశోక యువజన సంఘం' మహా గణపతి విగ్రహాన్ని ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పద్మారావు గౌడ్ నిర్వహించే వినాయక ఉత్సవాలు విభిన్నంగా నిలిచి భక్తులను ఆకట్టుకుంటాయని దిల్ రాజు ఈ సందర్భంగా పేర్కొన్నారు. విభిన్న ఉత్సవాలు హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల సంస్కృతికి దర్పణంగా నిలుస్తాయని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. యువ నేత కిశోర్ కుమార్ తదితరులతో పాటు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## చాకల్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం

చౌడాపూర్ మండలం చాకల్‌పల్లి జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల



తల్లిదండ్రుల సమావేశం జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు అరుణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు
ఎం. చంద్రశేఖర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యతో పాటు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్‌లు,పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ ,బూట్లు టై,బెల్ట్ మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలను అందిస్తూ ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేసి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శశికాంత్, దత్తాత్రేయ, హరి, విజయ్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దబాయి విజయ్ కుమార్, హనుమంతు, బొక్కా రాములు, రవి, చాకలి ఆంజయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాంనగర్‌లో ఘనంగా పూజా కార్యక్రమం

చైతన్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహణ.. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నగేష్ ముదిరాజ్



రాంనగర్: చైతన్య యూత్ ఆధ్వర్యంలో రాంనగర్‌లో నిర్వహించిన పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నగేష్ ముదిరాజ్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు స్వాగతం పలికారు.
అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమం విజయవంతంగా కొనసాగాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.
కార్యక్రమంలో చైతన్య యూత్ సభ్యులు, స్థానిక నాయకులు, యువకులు, భక్తులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం నిర్వాహకులు భక్తులకు ప్రసాదం అందజేశారు.

## తప్పుడు నివేదిక ఇచ్చారంటు కార్యదర్శిపై ఎంపిడిఓకు ఫిర్యాదు



### అర్హులైన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్లు పక్కదారి

దోమ మండల పరిధిలోని రాకొండ గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జాబితా తప్పు నివేదిక గ్రామ కార్యదర్శి ఉన్నత అధికారులకు సమర్పించారంటు రాకొండ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్థులు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారికి, కార్యదర్శిపై ఫిర్యాదు చేశారు. గత కొన్ని రోజుల క్రిందట రాకొండ గ్రామ పంచాయతీకి ఇంచార్జి భాద్యతలు తీసుకున్న సంభంధిత అధికారి ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో గ్రామ కమిటీ సభ్యులకు, గ్రామ ప్రజలకు సమాచారం ఇవ్వకుండా తన ఇస్టానుసారంగా జాబితా తయారుచేసి ఉన్నత అధికారులకు ఇచ్చారని, దింతో నిజమైన లబ్ధిదారులకు మొండి చెయ్యి మిగిలిందన్నారు. ఇట్టి విషయమై సంభంధిత ఎంపిడిఓ తో గ్రామస్థులు అవక తవకలపై చర్చిస్తుండగా కార్యదర్శి ఉన్నత అధికారి ముందే గ్రామస్థులను బెదిరిస్తు నా ఇష్టం వచ్చినట్టు చేస్తా మీరేంచేయగలరో చేసుకోండి అని దురుసుగా ప్రవర్తించాడని గ్రామస్థులు వాపోయారు. దీనిపై స్పందించిన ఎంపిడిఓ తప్పుడు నివేదికపై సోమవారం హౌసింగ్ ఏఈ తో చర్చించి న్యాయం చేస్తానని,కార్యదర్శి దురుసు ప్రవర్తనపై శాఖ పరమైన చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు.

## జూరాల కాలువలకు వార బదిలీ పేరుతో సాగునీరు నిలిపివేత.. ఒకవైపు బోర్లు,బావులకు కరెంటు కోతలు..

### అన్నదాతల కళ్లల్లో ఆనందం ఆవిరైపోతోంది..వనపర్తిజిల్లా బిజెపి పార్టీ కౌన్సిల్ మెంబర్ నేతుల నారాయణ..



ఒకవైపు జూరాల ప్రాజెక్ట్ కాలువలకు వార బదిలీ పేరుతో సాగునీరు నిలిపివేయడం మరోవైపు పంటలను కాపాడుకుందామని బోర్లు ఆన్ చేస్తే అప్రకటిత కరెంటు కోతలు, రైతుల పాలిట శాపంగా మారాయని వనపర్తి జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ నేతుల నారాయణ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అధికారంలోకి వస్తే రైతాంగానికి అన్ని మేలు జరుగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం.. నేడు అన్నదాతలను నిలువున ముంచేస్తుందని ప్రభుత్వంపై మండిపడ్డారు.
ఆయకట్టు రైతాంగనికి జూరాల గేట్లు ఎత్తి వెంటనే సాగునీటిని వార బదిలీ కాకుండా నిరంతరాయంగా విడుదల చేయాలని,కరెంటు కోతలను అరికట్టాలని రైతుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గణనాథుని పూజ కార్యక్రమంలో పాల్గొన్న రితిక్ రెడ్డి



పరిగి మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు రుకుంపల్లిలో ఏర్పాటుచేసిన గణనాథుని పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని దర్శించుకున్న ఎమ్మెల్యే డా"టి. ఉమా రామ్మోహన్ రెడ్డి తనయులు యువ నాయకులు,పిసిసి మెంబర్ డా"టి. రితిక్ రెడ్డి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్,కౌన్సిలర్ లక్ష్మీ చంద్రయ్య, పట్టణ అధ్యక్షులు రామ కృష్ణ రెడ్డి,మండల అధ్యక్షులు వెంకట్ రాములు,డాక్టర్ నరేందర్, యువ నాయకులు నరేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## రూప్‌ఖాన్‌పేట్ గణనాథులను దర్శించుకున్న మారుతి కిరణ్



పరిగి మండలం రూప్‌ఖాన్‌పేట్ గ్రామంలో నెలకొల్పిన గణనాథులను బీజేపీ పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. గణనాథుని దర్శించుకుని రూప్‌ఖాన్‌పేట్ గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఐశ్వర్యంతో వర్ధిల్లాలని ప్రతి కుటుంబంపై గణనాథుని ఆశీస్సులు ఉండాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కేశవులు,రూప్‌ఖాన్‌పేట్ గ్రామ మాజీ సర్పంచ్ నరసింహ,బీజేపీ పరిగి మండల అధ్యక్షురాలు అనసూయ శ్యాంసుందర్, దోమ మాజీ మండల అధ్యక్షులు రామ్ రెడ్డి, బీజేపీ జిల్లా ధార్మిక సెల్ జాయింట్ కన్వీనర్ జాక సురేష్ బాబు,అజయ్ గుప్తా,గ్రామ బీజేపీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలంగాణ ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..

ఆదివారం సెప్టెంబర్ 20,2026
www.trinetnews.com

# ఓల్డ్ ఆల్వాల్ నుంచి ఇంగ్లాండ్ క్రికెట్‌లో నంబర్ వన్ వరకు!

**34 వికెట్లతో సూర్య పూడిపెద్ది ఘనత**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19 :**
ఓల్డ్ ఆల్వాల్‌కు చెందిన శ్రీ సూర్య పూడిపెద్ది తన అద్భుతమైన బౌలింగ్ ప్రతిభతో ఇంగ్లాండ్ క్రికెట్‌లో ప్రత్యేక గుర్తింపు సాధించారు. ప్రతిష్ఠాత్మక నార్త్ స్టాఫోర్డ్‌షైర్ -- సౌత్ చెషైర్ ప్రీమియర్ లీగ్లో ఈ సీజన్‌లో 34 వికెట్లతో నంబర్ వన్ బౌలర్‌గా నిలవడం విశేష ఘనతగా నిలిచింది.

సూర్య పూడిపెద్ది, డాక్టర్ పి.వి.ఎల్. ప్రియాంక గారి భర్త, పేరి కుటుంబానికి అల్లుడిగా ఉండటంతో పాటు, శ్రీ అయ్యాగారి వాసు గారి మేనల్లుడు కూడా. కుటుంబానికి గర్వకారణంగా నిలుస్తూ, తన క్రీడా ప్రతిభతో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకోవడం కుటుంబ సభ్యులకు, బంధువులకు, స్నేహితులకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోంది.

**34 వికెట్లతో అగ్రస్థానం**

ఈ సీజన్‌లో సూర్య మొత్తం 120 ఓవర్లు బౌలింగ్ చేసి 22 మెయిడిన్ ఓవర్లు వేశారు. మొత్తం 34 వికెట్లు పడగొట్టి బౌలర్ల జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు.

ఆయన అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన 6 వికెట్లు 38 పరుగులు. అంతేకాకుండా ఒక మ్యాచ్‌లో ఐదు వికెట్లు సాధించే ఘనతను రెండుసార్లు నమోదు చేశారు. సూర్య బౌలింగ్‌లో ఓవర్‌కు సగటున 3.67 పరుగులు మాత్రమే ఇచ్చారు. బౌలింగ్ సగటు 12.94గా నమోదైంది. ముఖ్యంగా రెండో స్థానంలో ఉన్న బౌలర్ కంటే 8 వికెట్లు ఎక్కువగా సాధించడం ఆయన అద్భుతమైన ప్రదర్శనకు నిదర్శనంగా నిలిచింది.

క్రికెట్‌లో ఒక బౌలర్ విజయాన్ని కేవలం వికెట్ల సంఖ్యతో మాత్రమే కొలవలేం. నిరంతర ప్రదర్శన, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, ఓర్పు, పట్టుదల, సరైన ప్రదేశంలో బంతిని సంధించే సామర్థ్యం, జట్టు కోసం ఆడే తత్వం వంటి అనేక అంశాలు ఒక ఆటగాడి విజయానికి కారణమవుతాయి. సూర్య ప్రదర్శనలో ఈ లక్షణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

**ఘనమైన క్రికెట్ చరిత్రలో సూర్యకు గుర్తింపు**

స్టాఫోర్డ్‌షైర్ క్రికెట్‌కు సుదీర్ఘమైన చరిత్ర ఉంది. అనేకమంది ప్రతిభావంతులైన క్రికెటర్లు ఈ ప్రాంత క్రికెట్‌తో అనుబంధం



కలిగి ఉన్నారు. భారత క్రికెట్ దిగ్గజం దిలీప్ వెంగ్‌సర్కార్తో పాటు ఇంగ్లాండ్‌కు చెందిన పలువురు ప్రముఖ క్రికెటర్లు, అంతర్జాతీయ స్థాయి ఆటగాళ్లు ఈ క్రికెట్ సంప్రదాయంలో భాగమయ్యారు.

అలాంటి చారిత్రక క్రికెట్ వాతావరణంలో మన సూర్య నంబర్ వన్ బౌలర్‌గా నిలవడం ప్రత్యేకమైన గర్వకారణం.

ఓల్డ్ ఆల్వాల్ నుంచి తన క్రికెట్ ప్రయాణాన్ని కొనసాగిస్తూ, ఇంగ్లాండ్‌లోని ప్రతిష్ఠాత్మక క్రికెట్ లీగ్‌లో అగ్రస్థానానికి చేరుకోవడం సూర్య ప్రతిభకు నిదర్శనం. ప్రతిభకు భౌగోళిక సరిహద్దులు ఉండవని ఆయన విజయ ప్రయాణం మరోసారి నిరూపిస్తోంది.

**కృషి, పట్టుదలే విజయానికి పునాది**

సూర్య సాధించిన ఈ విజయం ఒక్కరోజులో వచ్చినది కాదు. దీని వెనుక ఎన్నో గంటల సాధన, నిరంతర శ్రమ, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, ఆటపై ప్రేమ, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, తన సామర్థ్యంపై నమ్మకం ఉన్నాయి.

ఒక క్రీడాకారుడు తన ప్రతిభను విదేశీ క్రికెట్ వాతావరణంలో నిరూపించుకోవడం అంత సులభమైన విషయం కాదు. కొత్త వాతావరణం, భిన్నమైన క్రికెట్ పరిస్థితులు, గట్టి పోటీని ఎదుర్కొంటూ తన బౌలింగ్‌తో అగ్రస్థానాన్ని సాధించడం సూర్యకు ప్రత్యేకమైన గుర్తింపును తీసుకువచ్చింది.

**కుటుంబానికి గర్వకారణం**

సూర్య సాధించిన ఈ ఘనతపై కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఓల్డ్ ఆల్వాల్ ప్రాంతానికి చెందిన వ్యక్తి ఇంగ్లాండ్‌లోని ప్రతిష్ఠాత్మక క్రికెట్ లీగ్‌లో నంబర్ వన్ బౌలర్‌గా నిలవడం స్థానికంగా కూడా గర్వించదగ్గ విషయంగా భావిస్తున్నారు.

"సూర్యా... ఇది నీ ప్రయాణానికి ముగింపు కాదు; మరిన్ని విజయాలకు ఇది ఒక అందమైన ప్రారంభం. నీ ప్రతిభ మరింత ఉన్నత స్థాయికి చేరి, భవిష్యత్తులో మరెన్నో వికెట్లు, మరెన్నో రికార్డులు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం" అని కుటుంబ సభ్యులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

ఓల్డ్ ఆల్వాల్ నుంచి ప్రారంభమైన ఈ విజయ ప్రయాణం ఇంగ్లాండ్‌లో నంబర్ వన్ బౌలర్ స్థాయికి చేరడం నిజంగా స్ఫూర్తిదాయకం. భవిష్యత్తులో సూర్య మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, తన కుటుంబానికి, ఓల్డ్ ఆల్వాల్‌కు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షిద్దాం.

హృదయపూర్వక అభినందనలు సూర్య
నీ బౌలింగ్ విజయ పరంపర కొనసాగాలి... మరిన్ని ఘనతలు సాధించాలి... మనందరికీ మరింత గర్వకారణంగా నిలవాలి!

# యువతకు విమానయాన రంగంలో నాణ్యమైన సాంకేతిక, ప్రాక్టికల్ శిక్షణ

**ఏవియేషన్ శిక్షణకు టీజీఎస్ఏఏతో సాంకేతిక విద్యాశాఖ కీలక ఒప్పందం.**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19::**
రాష్ట్రంలోని యువతకు విమానయాన రంగంలో నాణ్యమైన సాంకేతిక, ప్రాక్టికల్ శిక్షణ అందించేందుకు ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. హైదరాబాద్ పాత ఎయిర్ పోర్ట్ లోని తెలంగాణ స్టేట్ ఏవియేషన్ అకాడమీ (౦+టూూూూ)తో రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ అవగాహన ఒప్పందం (వీశీఖ) కుదుర్చుకుంది. డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ సలహాదారు డా.కె.కేశవరావు సమక్షంలో శనివారం కీలక ఒప్పందం జరిగింది. కాలేజియేట్ ఎడ్యుకేషన్, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీదేవసేన తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఏఎంఈ శిక్షణకు పరిశ్రమ ఆధారిత అనుభవం: ఈ ఒప్పందం ద్వారా హైదరాబాద్ రామంతాపూర్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వ పాలిటెక్నిక్ (జీచీటూ)లో నిర్వహించే మూడేళ్ల ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీరింగ్(టూవీజు) ట్రైనింగ్ డిప్లొమా ప్రోగ్రామ్ కు మరింత ప్రాక్టికల్, పరిశ్రమ ఆధారిత శిక్షణ అందుబాటులోకి రానుంది. విద్యార్థులకు సైద్ధాంతిక విద్యతో పాటు ల్యాబొరేటరీ ప్రాక్టికల్స్, విమానాల పరిచయం, ఎయిర్‌క్రాఫ్ట్ సిస్టమ్స్‌పై శిక్షణ, చివరి ఏడాదిలో పరిశ్రమ ఆధారిత ప్రాక్టికల్ వర్క్ ఎక్స్ పీరియన్స్ కల్పించనున్నారు.

2,100 గంటల ప్రాక్టికల్ శిక్షణ: మొదటి రెండు సంవత్సరాల్లో జెఎన్జీపీ /టీజీసా ఆధ్వర్యంలో థియరీ,



ల్యాబొరేటరీ ప్రాక్టికల్స్, ఎయిర్‌క్రాఫ్ట్ ఫ్యామిలియరైజేషన్, సిస్టమ్స్ ట్రైనింగ్ అందిస్తారు. చివరి ఏడాదిలో టీజీసాలో ఒక సంవత్సరం పాటు 2,100 గంటల ప్రాక్టికల్ వర్క్ ఎక్స్ పీరియన్స్/ఇండస్ట్రియల్ ట్రైనింగ్ అందించడం ఈ వీశీఖలోని ప్రధాన ప్రత్యేకత.

విమానయాన పరిశ్రమతో ప్రత్యక్ష అనుసంధానం:
టీజీసా అనుభవజ్ఞులైన శిక్షకులను అందించడంతో పాటు, ప్రాక్టికల్ ల్యాబొరేటరీ సౌకర్యాలు, ప్రత్యేక విమానాల యాక్సెస్, విమాన నిర్వహణపై ప్రాక్టికల్ ఎక్స్ పోజర్, మెయింటెనెన్స్ ఏరియాలో పని అనుభవాన్ని అందించనుంది. దీంతో విద్యార్థులకు ఎయిర్‌లైన్స్, ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్స్, ఎయిర్‌క్రాఫ్ట్ ఆపరేటర్లు, వీ=ూలు, ఏరోనాటికల్ తయారీ, ఏరోస్పేస్ రంగాలపై ప్రత్యక్ష అవగాహన, పరిశ్రమ అనుభవం పొందే అవకాశం ఏర్పడుతుంది.

ఏవియేషన్ సేఫ్టీకి ప్రాధాన్యత: విమానయాన రంగంలో భద్రతా ప్రమాణాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, విద్యార్థులకు తప్పనిసరి సేఫ్టీ అండ్ సెక్యూరిటీ బ్రీఫింగ్స్ నిర్వహించడంతో పాటు ఏఏఐ , బీసీఏఎస్ సంబంధిత నిబంధనలను పాటించేలా శిక్షణ అందించనున్నారు. నైపుణ్యంతో కూడిన యువతకు బలమైన పునాది: ఈ భాగస్వామ్యం ద్వారా ప్రభుత్వ సాంకేతిక విద్యా వ్యవస్థను విమానయాన పరిశ్రమ అవసరాలతో అనుసంధానం చేయడం సాధ్యమవుతుంది. విద్యార్థులు తరగతి గది పరిజ్ఞానంతో పాటు వాస్తవ విమాన నిర్వహణ వాతావరణంలో ప్రాక్టికల్ అనుభవాన్ని పొందే అవకాశం ఉంటుంది. నిర్దేశిత శిక్షణ గంటలను పూర్తి చేసి, 90 శాతం హాజరు, అవసరమైన పనితీరు ప్రమాణాలను పూర్తి చేసిన విద్యార్థులకు ప్రాక్టికల్ ట్రైనింగ్ సర్టిఫికెట్ జారీ చేయనున్నారు.

ఐదేళ్ల పాటు అమల్లో ఎంఓయూ మౌ
ఈ అవగాహన ఒప్పందం సంతకం చేసిన తేదీ నుంచి ఐదేళ్ల పాటు అమల్లో ఉంటుంది. పరస్పర అంగీకారంతో ఒప్పందాన్ని పునరుద్ధరించుకునే అవకాశం ఉంది. తెలంగాణ యువతకు విమానయాన రంగంలో నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు, ప్రాక్టికల్ శిక్షణ, పరిశ్రమ అనుభవాన్ని అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ఈ భాగస్వామ్యం రాష్ట్రంలో సాంకేతిక విద్య--పరిశ్రమ అనుసంధానానికి ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలవనుంది.
.

# ఎక్కడా పంట నష్టం జరగకుండా ముందస్తు చర్యలు

**సూక్ష్మ సేద్యం, ప్రకృతి సాగుకు అత్యధిక ప్రాధాన్యత**
**తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ**
**త్వరలో కరువు మండలాల ప్రకటన**
**రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులపై సమీక్షలో సీఎం చంద్రబాబు**

**అమరావతి, ట్రైనెట్ న్యూస్,సెప్టెంబర్ 19:**
రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులను శాస్త్రీయంగా అంచనా వేసి... అక్టోబర్ 1న కరువు మండలాలను ప్రకటించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కరువు మండలాలను గుర్తించడంతో పాటు ఎక్కడా పంట నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులపై ప్రతీ నెలా కేంద్రానికి నివేదికలు పంపించాలని నిర్దేశించారు. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, కరువు ప్రభావం, వ్యవసాయ--ఉద్యాన పంటల పరిస్థితి, రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులు, పంటలను కాపాడేందుకు తీసుకోవాల్సిన తక్షణ చర్యలు, తాగునీటి సరఫరాపై క్యాంపు ఆఫసులో శనివారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. కరువు మండలాల గుర్తింపు ప్రక్రియలో భాగంగా ఆరు శాఖల నుంచి అందే సమాచారాన్ని పరిగణనలోకి తీసుకుని...వర్షపాతం, పంటల సాగు పరిస్థితి, భూగర్భ జలాలు, నేలలో తేమ శాతం, శాటిలైట్ చిత్రాలు, జలాశయాల్లో నీటి నిల్వలు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలిస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

**513 మండలాల్లో కరువు ఛాయలు**

2026 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రాష్ట్రంలోని 28 జిల్లాల్లో ప్రాథమిక అంచనా ప్రకారం మొత్తం 513 మండలాల్లో కరువు నెలకొందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. వీటిలో 268 మండలాల్లో పరిస్థితి తీవ్రంగాను, 245 మండలాల్లో మోస్తరుగా ఉందన్నారు. కరువు పరిస్థితులపై



క్షేత్రస్థాయి పరిశీలనను వ్యవసాయ శాఖ చేపడుతుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ల మార్గదర్శకత్వంలో క్షేత్ర స్థాయి బృందాలు పంట నష్టం, దిగుబడి నష్టాన్ని పరిశీలిస్తాయని, అనంతరం వ్యవసాయ శాఖ క్షేత్ర పరిశీలన నివేదికను జిల్లా కలెక్టర్లకు సమర్పిస్తుందని చెప్పారు. కరువు ప్రతిపాదనలను రెవెన్యూ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ శాఖకు జిల్లా కలెక్టర్లు సమర్పించాల్సి ఉంటుందన్నారు. దీనికి సెప్టెంబర్ 24 చివరి తేదీగా నిర్ణయించినట్టు వెల్లడించారు. ఈ ప్రతిపాదనలను సెప్టెంబర్ 29న రాష్ట్ర స్థాయి కమిటీ సమావేశంలో పరిశీలిస్తారని తెలిపారు.

**ఉద్యాన పంటలపై ఎల్‌నినో ప్రభావం**

ఉద్యాన పంటలు కాడటానికి ఇప్పటికే రూ.190 కోట్లు కేటాయించామని, వాటికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సమీక్షలో సీఎం అన్నారు. వర్షాభావ పరిస్థితులతో పాటు ఎల్‌నినో ప్రభావాన్ని కూడా అధికారులు వివరించారు. రాష్ట్రంలోని 21 జిల్లాల్లో 1,357 =ాఖల పరిధిలో ఉన్న పంటలు హై రిస్క్ కేటగిరీలో ఉన్నాయన్నారు. ఎల్‌నినోతో 17,916 హెక్టార్లలోని నారింజ, బత్తాయి, మామిడి, ఎర్ర మిరప, ఉల్లి, కూరగాయల పంటలు ప్రభావితం కానున్నాయని తెలిపారు. నీటి లభ్యత తగ్గుతున్న పరిస్థితుల్లో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణాన్ని కాపాడేందుకు మైక్రో ఇరిగేషన్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ (ూూవీఖూ) కింద రైతులకు సంబంధించిన నాలుగు కీలక సేవలను 'మన మిత్ర' వాట్సప్ గవర్నెన్స్ కింద అందుబాటులోకి తెచ్చినట్టు చెప్పారు. సూక్ష్మ సేద్యంతో పాటు ప్రకృతి సేద్యం వైపు రైతులను మళ్లించేలా చూడాలని సీఎం నిర్దేశించారు.

**తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు**

రాష్ట్రంలో ఎక్కడా తాగునీటికి ప్రజలు ఇబ్బందిపడకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. తాగునీటికి బోర్లపైన ఆధారపడే ప్రాంతాలకు అవసరమైతే అదనంగా ట్యాంకర్ల ద్వారా నీటిని తరలించేలా చూడాలన్నారు. విశాఖ తాగునీటి సమస్య తలెత్తకుండా ఇప్పటి నుంచే కార్యాచరణ చేపట్టాలన్నారు. ఇంజినీర్లు, కాంట్రాక్టర్లతో అత్యవసర సమావేశం నిర్వహించి విశాఖ తాగునీటి సరఫరా సంబంధిత పనులు చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. విశాఖ సమీపంలోని రిజర్వాయర్లు నింపేందుకు యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టే అవకాశాలను పరిశీలించాలన్నారు. మేఘాద్రిగడ్డకు పోలవరం ఎల్ఎంసీ నుంచి ప్యాకేజీ నెం.8 కింద పైపులైన్ ద్వారా నీటిని తరలించే పనుల్లో వేగం పెంచాలన్నారు. విశాఖ నగరానికి మరో 2 నెలలకు సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని ఈ సందర్భంగా అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

# నాచారంలో ఆకట్టుకుంటున్న పర్యావరణహిత గణనాథుడు..

**ఇస్తారాకు కప్పులతో 15 అడుగుల వినాయకుడు..**



**నాచారం, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19 :**
వినాయక చవితి సందర్భంగా నాచారం పరిధిలో గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. బాబానగర్‌లోని సూర్య శుభకర విఘ్న వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో 15 అడుగుల ఎత్తైన పర్యావరణహిత వినాయక విగ్రహాన్ని ప్రత్యేకంగా తయారు చేసి ప్రతిష్ఠించారు. సుమారు వెయ్యి ఇస్తారాకు కప్పులతో రూపొందించిన ఈ విగ్రహం భక్తులను ఆకట్టుకుంటోంది. ఈ సందర్భంగా కళాకారుడు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ గత 17 ఏళ్లుగా తామే స్వయంగా పర్యావరణహిత వినాయక విగ్రహాలను తయారు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో పేపర్ స్ట్రాలు, రూబిక్స్ క్యూబ్స్, చెక్క స్టిక్స్, మట్టి ప్రమిదలు, పేపర్ టీ కప్పులు, బిస్కెట్ కోన్స్, దారం, న్యూస్ పేపర్లతో వినూత్న విగ్రహాలను రూపొందించినట్లు చెప్పారు. చంద్రయాన్ స్ఫూర్తితోనూ ప్రత్యేక థీమ్‌తో విగ్రహాన్ని తయారు చేసినట్లు పేర్కొన్నారు. ఉత్సవాల అనంతరం పర్యావరణహిత పద్ధతిలో వైభవంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# మల్లాపూర్ లో వైభవంగా వినాయక చవితి వేడుకలు..





**నాచారం, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19:**
మల్లాపూర్ పరిధిలోని ఏకదంతా వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో, అధ్యక్షుడు అచ్చగొని దినేష్ గౌడ్ నేతృత్వంలో వినాయక చవితి వేడుకలు వైభవంగా కొనసాగుతున్నాయి. తొలి రోజు నుంచే స్వామివారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు, సహస్రనామార్చనలు నిర్వహిస్తున్నారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ధూపదీప నైవేద్యాలు సమర్పిస్తూ భక్తులు గణనాథుడిని దర్శించుకుంటున్నారు. వేడుకల్లో భాగంగా మండప ప్రాంగణంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి మల్లాపూర్ పరిసర ప్రాంతాల నుంచి భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. గణనాథుడిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రంగురంగుల విద్యుత్ దీపాలు, పుష్పాలంకరణలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. పలువురు స్థానిక నాయకులు, ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు అచ్చగొని దినేష్ గౌడ్ మాట్లాడుతూ, లంబోదరుని దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తులందరూ కలసికట్టుగా పాల్గొని వేడుకలను విజయవంతం చేయడం ఆనందంగా ఉందన్నారు. మండప ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలు, ఆధ్యాత్మిక గీతాలతో మారుమోగుతోంది. మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు భరత్, సందీప్, చరణ్, పృథ్వి, నీలేష్, సునీల్, ఆశిష్, అంచల్, వెంకటేష్, లక్కీతో పాటు పలువురు సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

# ఉన్నతమైన విద్యతోనే అభివృద్ధి సాధ్యం

## బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య

**రవీంద్ర భారతి, హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ 19 :** ఉన్నతమైన విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య స్పష్టం చేశారు. శ్రీవాగ్దేవి వాద్య సంగీత కళా నృత్య సంస్కృతి సంస్థ, శ్రీనటరాజ నృత్య సంగీత అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో "నాట్య గణపతికి నాట్య పుష్పాంజలి" పేరిట వివిధ సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాలపై అనేక పోరాటాలు చేసి పేద మధ్య తరగతి విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసే దిశగా ప్రయత్నం చేశామని తెలిపారు. మధ్యతరగతి కుటుంబాలు అభివృద్ధి చెందాలంటే కేవలం విద్యతోనే సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరం నాట్య గురువులకు నృత్య చూడామణి అవార్డులను అందజేశారు. సభకు ముందు వినాయకునికి నృత్య కళాకారులు నాట్య రూపంలో పుష్పాంజలి సమర్పించారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు బి. నాగేంద్ర యాదవ్ , ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ దివ్య లక్ష్మి , కళాభిమానులు, నృత్యాభిమానులు పాల్గొన్నారు.











# మణికుమార్ క్రికెట్ క్లబ్ ఘన విజయం

## ప్రతీక్, వేదాస్ అద్భుత బౌలింగ్.. హర్షవర్ధన్, తరుణ్ అజేయ అర్ధశతకాలు



Tarun 68* (57) 7X4's, 1X6



Harsha Vardhan 82*(81) 10X4's, 1X6



Vedhas Vuradi 34 (50b, 3X4's)(9-0-34-3)



Prateik Rajaneni (9-0-52-5)

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ 'సి' డివిజన్ వన్‌డే లీగ్ ఛాంపియన్ మ్యాచ్‌లో మణికుమార్ క్రికెట్ క్లబ్ అద్భుత ప్రదర్శనతో సేక్రెడ్ హార్ట్ క్రికెట్ క్లబ్‌పై 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. గ్రీన్ వ్యూ క్రికెట్ గ్రౌండ్-2లో జరిగిన ఈ మ్యాచ్‌లో మణికుమార్ సీసీ బౌలర్లు ప్రతీక్ రాజనేని, వేదాస్ వురాడి అద్భుతంగా రాణించగా, బ్యాటింగ్‌లో డి. హర్షవర్ధన్, కెప్టెన్ నగరం తరుణ్ రెడ్డి మెరిశారు.

టాస్ గెలిచిన మణికుమార్ క్రికెట్ క్లబ్ ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన సేక్రెడ్ హార్ట్ సీసీ 42.5 ఓవర్లలో 223 పరుగులకు ఆలౌట్ అయింది. మణికుమార్ సీసీ బౌలర్లలో ప్రతీక్ రాజనేని 9 ఓవర్లలో 52 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టి కీలక పాత్ర పోషించాడు. వేదాస్ వురాడి 9 ఓవర్లలో 32 పరుగులిచ్చి 3 వికెట్లు సాధించాడు.

224 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన మణికుమార్ సీసీ కేవలం 36.2 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 225 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. డి. హర్షవర్ధన్ 81 బంతుల్లో 10 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 82 పరుగులు చేసి అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. కెప్టెన్ నగరం తరుణ్ రెడ్డి 57 బంతుల్లో 7 ఫోర్లు, ఒక సిక్సర్‌తో అజేయంగా 68 పరుగులు చేశాడు. ఓపెనర్ వేదాస్ వురాడి 54 బంతుల్లో 3 ఫోర్లతో 43 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మణికుమార్ క్రికెట్ క్లబ్ ఆటగాళ్లు సమష్టిగా ప్రదర్శించిన జట్టు స్ఫూర్తిని క్లబ్ అధ్యక్షురాలు లక్ష్మీ ప్రియదర్శిని ప్రాతురి, కార్యదర్శి కృష్ణ చతుర్వేదుల అభినందించారు. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాళ్లకు సంయుక్త కార్యదర్శి రవి తేజ్ చతుర్వేదుల జ్ఞాపికలు, పతకాలు అందజేశారు.

# అక్కినేని నాగేశ్వరరావు చరిత్రలో నిలిచిపోతారు: బండారు దత్తాత్రేయ





దేవదాసు కాళిదాసు మంచి మనసులు వంటి సినిమాల ద్వారా సందేశం ను క్రమ శిక్షణ తో కూడిన జీవితం ద్వారా సమాజానికి ఆదర్శం గా నిలిచిన అక్కినేని నాగేశ్వర రావు చరిత్ర లో నిలిచివుంటారు అని హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ కొని యాడారు శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై ప్రముఖ సాంస్కృతిక సంస్థ రస మయి నిర్వహణలో విఖ్యాత నటుడు అక్కినేని నాగేశ్వర రావు 102 వ జయంతి సందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన పన్నెండు మంది అక్కినేని అభిమానుల కు ఆత్మీయ సత్కారం జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న బండారు దత్తాత్రేయ వారిని సత్కరించి మాట్లాడారు అక్కినేని యెన్ టి ఆర్ ఇరువురూ మహా నటులు అని వారికి తను అభిమానుడిని అని తెలిపారు ఇరువురూ సమయ పాలన వృతి పట్ల అంకిత భావం కల వారని చెప్తూ పురస్కారం అందుకున్న వారు వారి ప్రాంతాల్లో అక్కినేని నీ ఆదర్శం గా తీసుకుని సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలి అని కోరారు కేంద్ర పూర్వ మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి మాట్లాడుతూ అక్కినేని అభిమానులు వేరు వేరు ప్రాంతాలనుంచి రప్పించి వారినిద

సత్కరించటం ముదావహం అన్నారు అక్కినేని నీ ఎన్ టి ఆర్ ను ఒకే వేదిక పై పిలిచిన సంస్థ రసమయి మాత్రమే అని కొని యాడారు ఆదాయపు పన్నులు శాఖ పూర్వ .ముఖ్య సంచాలకుడు నరసింహప్ప అధ్యక్షత వహించిన వేదిక పై స్వాగతం పలికిన సంస్థ డాక్టర్ రాము మాట్లాడుతూ గతం లో అక్కినేని సూచించిన వారికి స్వర్ణ కంకణాలు ప్రముఖులకిబహుకరించాం అని గత ఏడాది నుంచి ఆయన అభిమానులను సత్కరిస్తున్నాము అని తెలిపారు ప్రముఖ కవి వి డి రాజ గోపాల్ తదితరులు పాల్గొనగా ఆశా లత వ్యాఖ్యానం సముచితం గా ఉంది తొలుత లలితా సింధూరి శిష్య బృందం డాక్టర్ రాము రచించిన మన అక్కినేని గీతాలు పై కూచిపూడి నాట్య శైలిలో నర్తించారూ

edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136